## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:223 | మంగళవారం మార్చి 10, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

## యుద్ధమొస్తే చమురు మంటలే..

## మళ్లీ 1973 నాటి పరిస్థితులు?



ఊహించిందే జరిగింది. ప్రపంచ ఇంధన రవాణాకు జీవనాడి లాంటి హర్మూజ్ మూసివేత, గల్ఫ్ దేశాల చమురు క్షేత్రాలపై దాడులతో అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. నెల రోజుల క్రితం 70 డాలర్ల దిగువన ఉన్న బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర.. నేడు 110 డాలర్లు దాటింది. ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధం పదో రోజుకు చేరిన వేళ వీటి ధరలు ఈ స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో 1973 నాటి చమురు సంక్షోభాన్ని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. మళ్లీ ఆ నాటి పరిస్థితులు తలెత్తుతాయా అన్న భయాందోళనలు వ్యక్తంచేస్తున్నారు. పేజి 2లో ▶

## ఇరాన్ వార్..

## ఆ చిన్న ద్వీపాన్ని టచ్ చేయని ట్రంప్..?

అటు అమెరికా–ఇజ్రాయెల్, ఇటు ఇరాన్ దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తోపాటు అల్బాజ్‌లోని నాలుగు చమురు నిల్వ కేంద్రాలు, ఉత్పత్తి కేంద్రంపై ఇజ్రాయెల్ బలగాలు దాడులు చేశాయి. దాంతో ఆ దేశ గగనతలంపై దట్టమైన పొగ అలముకుంది. ఇదే సమయంలో ఒక చిన్న దీవి పేరు వెలుగులోకి వచ్చింది. అదే ప్రపంచ ఇంధన ఎగుమతిలో కీలకమైన ఖర్గ్ ఐలాండ్ . ఈ దాడుల్లో ఇప్పటివరకు దీనిని మాత్రం ముట్టుకోలేదు. అయితే దీనిపై దాడి చేయాలని అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆలోచిస్తున్నారట..! పేజి 2లో ▶



# కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే...

### పోలీసులు అప్‌గ్రేడ్ కావాలి: సీఎం రేవంత్



- అప్‌గ్రేడ్ కావాలి: మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త తరహా నేరాలు పెరుగుతున్నాయని, వాటిని ఎదుర్కోవడానికి పోలీసులు సాంకేతికంగా అప్‌గ్రేడ్ కావాలని సీఎం పిలుపునిచ్చారు.
- సవాళ్లు: కంటికి కనిపించని (సైబర్/టెక్నికల్) నేరాలను కనిపెట్టడం పెద్ద సవాలుగా మారిందని, మనకున్న వనరులతోనే వీటిని అధిగమించాలని చెప్పారు.
- ప్రజల సేవ: ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారానే పోలీస్ శాఖకు గౌరవం పెరుగుతుందని స్పష్టం చేశారు.

హైదరాబాద్: ప్రజలకు మెరుగైన సేవలందించడం ద్వారానే పోలీసుశాఖకు గౌరవం పెరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొత్త కొత్త మార్గాల్లో నేరాలు జరుగుతున్నాయని, దీంతో పోలీసులకు సవాళ్లు ఎదురవుతున్నాయని తెలిపారు. మనకున్న రిసోర్సుల ద్వారా మాత్రమే టెక్నికల్ ఛాలెంజ్‌ను అధిగమించగలమన్నారు. పోలీసు అధికారుల రీట్రీట్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భౌతికంగా కనిపించని నేరాలను కనిపెట్టడం సవాళ్లతో కూడుకున్నదని చెప్పారు.

## తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- దశాబ్దాల కల: తాడేపల్లి మహానాడు ప్రాంత ప్రజల చిరకాల కోరికైన రిటైనింగ్ వాల్ నిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు.
- బడ్జెట్: ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నది కుడి వైపున (0.900 కి.మీ నుండి 2.610 కి.మీ వరకు) ఈ నిర్మాణాన్ని రూ.294.20 కోట్లతో చేపట్టనున్నారు.



2లో..

## ఎఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

పాలకల్తీ బాధితులను ఆస్పత్రిలో పరామర్శించిన షర్మిల



2లో..

## వెలుగుమట్ల బాధితులకు అండగా తెలంగాణ జాగృతి: కల్వకుంట్ల కవిత



ఖమ్మం: ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకూ బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. పేజి 2లో ▶

## సునీల్ నాయక్ ఈ నెల 12 వరకు విచారణకు హాజరు కావాల్సిందే: హైకోర్టు




విజయవాడ: ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి ఎం.సునీల్‌నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ అర్హతపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నెల 12 వరకు సునీల్ నాయక్ విచారణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సునీల్ నాయక్ విచారణ ఇవాళ్టితో ముగియనుంది. అయితే, దర్యాప్తు అధికారి విజ్ఞప్తి మేరకు విచారణను హైకోర్టు పొడిగించింది. మరోవైపు సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను కూడా 12కి వాయిదా వేసింది.

## తెలంగాణ సమస్యలను ఢిల్లీలో వినిపిస్తా: వేం నరేందర్‌రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిద్దరికి రిటర్నింగ్ అధికారి ఇందుకు సంబంధించిన ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వేం నరేందర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన ఏఐసీసీ పెద్దలు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ సమస్యలను రాజ్యసభలో, ఢిల్లీలో వినిపిస్తానని పేర్కొన్నారు. వాటిని పరిష్కరించే విధంగా కేంద్రంపై ఒత్తిడి తెస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే అనుభవం గల సభ్యులు రాజ్యసభలో అడుగుపెడుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మూసీ పునరుద్ధరణను వ్యతిరేకించడమంటే రాష్ట్రానికి అన్యాయం చేయడమే: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్: నల్ల చెరువు అభివృద్ధి చూస్తే ఆనందంగా ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైడ్రా పునరుద్ధరించిన కూకట్‌పల్లి నల్ల చెరువును ప్రారంభించి ఆయన మాట్లాడారు. "సీఎంగా మీ ముందుకు రావడం ఆనందంగా ఉంది. ఆనాడు ఎంపీగా కూకట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఉన్నా నిధులు లేక చేయలేకపోయా. ఇప్పుడు అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇస్తాను. చెరువుల పునరుద్ధరణ వల్ల పేదలకు నష్టం కలిగి ఉండవచ్చు. నిర్వాసితుల్లో అర్హులైన పేదలు ఉంటే వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తాం.

## రైతుబంధు పథకం బంద్...

### రాహుల బంద్ స్టార్

సీఎం రేవంత్‌పై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు



2లో..

## మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన ప్రధానోపాధ్యాయుడు




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ మార్చి 9**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆరుద్ర వెంకటేశ్వర్లు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ సృష్టికి మూలం మహిళలే. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు ఆర్థికంగా నిలబడిన రోజే నిజంగా దేశం అభివృద్ధి చెందుతుంది. మహిళలు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ ఉపయోగించుకొని చట్టసభల్లో, స్థానిక సంస్థల్లో భాగస్వాములు కావాలి. ఘనంగా సన్మానించినబడిన మహిళా ఉపాధ్యాయురాలు,సునీత,మంజుల, రాణి,సునీత,వీణ,సుచిత్ర,శ్వేత, రజియా,రమాదేవి,గీత,మహేశ్వరి ,లావణ్య సంజీవ,రమేష్,రంజాన్అలీ,లక్ష్మయ్య,విజయ , పద్మ ,జ్యోత్స్న,అనూష, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జగన్ శ్రద్ధంతా బలప్రదర్శనల పైనే: షర్మిల



కంబాలచెరువు(రాజమహేంద్రవరం): బలప్రదర్శనలపై ఉన్న శ్రద్ధ జగన్‌కు ప్రజలపై లేదని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 'కల్తీపాల ఘటన' బాధితులను సోమవారం ఆమె పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి బయట విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించే తీరిక జగన్‌కు లేదని దుయ్యబట్టారు. వైకాపా నాయకులకు, సైతాన్ సైన్యానికి ఇబ్బంది వస్తేనే పరామర్శలకు వెళ్తారన్నారు. 11 ఏళ్లుగా వరలక్ష్మి డెయిరీ సంస్థ అనుమతులు లేకుండా నడుపుతుందంటే అందులో జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యమూ ఉందని విమర్శించారు.

## రెవెన్యూ దస్త్రాల దహనం కేసు.. నిందితులకు సుప్రీంకోర్టులో చుక్కెదురు



దిల్లీ: అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రెవెన్యూ దస్త్రాల దహనం కేసులో ఇద్దరు నిందితులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఏ3గా ఉన్న మాధవరెడ్డి, ఏ4గా ఉన్న మునిరత్నానికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దర్యాప్తు పురోగతికి తాము అడ్డురాలేమని జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితుల్లో ఒకరు మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాజీ పీఏ కాగా, మరొకరు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

## ఒంటిమిట్ట శివారులో జాతీయ రహదారిపై మరమ్మతులు



ఒంటిమిట్ట : కడప-రేణిగుంట జాతీయ రహదారిపై ఒంటిమిట్ట శివారు నుంచి మరమ్మతు పనులను ప్రారంభించారు. నెర్రెలతో, గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా ఉన్నాయి. నిత్యం వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. దీంతో వాహన చోదకులు భయాందోళనకు గురవుతున్నారు. ఈనెల 26 నుంచి శ్రీరామ నవమి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట సీతారాముల కల్యాణ వేదిక ప్రాంగణం నుంచి మల్లేశ్వరపురం వరకు దెబ్బతిన్న రోడ్డులో ఒక వరుస యంత్రాలతో తొలగించి, మరమ్మతు పనులు చేపట్టారు.

## తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు మంత్రి లోకేశ్ శంకుస్థాపన

మొదటిపేజీ తరువాయి
మంగళగిరి గ్రామీణం: మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి మహానాడు ప్రాంత ప్రజల దశాబ్దాల కలను మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. తాడేపల్లి పట్టణం సీతానగరం మహానాడు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టారు. కృష్ణా నదికి ప్రకాశం బ్యారేజీ దిగువన కుడి వైపు 0.900 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి రూ.294.20 కోట్లతో పనులు చేపట్టేందుకు రాష్ట్ర మంత్రి మండలి ఇటీవల ఆమోదం తెలిపింది.
హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్
 మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. తొలుత పెదవడ్లపూడి గ్రామానికి చేరుకున్న మంత్రికి స్థానిక తెదేపా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం రూ.14.88 కోట్ల వ్యయంతో నిర్మించిన హైలెవల్ కెనాల్ ఎత్తిపోతల పథకాన్ని మంత్రి ప్రారంభించారు. స్విచ్ ఆన్ చేసి పంపుల ద్వారా నీటిని విడుదల చేశారు. ఈ పథకం ద్వారా మంగళగిరి, తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లోని 25,344 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందనుంది. నీటిని ఎత్తిపోసేందుకు నాలుగు పంపులను అమర్చారు. ఎన్నికల సమయంలో మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీ మేరకు నిధులు విడుదల చేసి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయించారు.

## వెలుగుమట్ల బాధితులకు అండగా తెలంగాణ జాగృతి: కల్వకుంట్ల కవిత

మొదటిపేజీ తరువాయి
ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆమె నిరసనను విరమించుకున్నారు.

## రైతుబంధు పథకం బంద్... రాహుల బంద్ స్టార్

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు.. అంతేకానీ రాహుల్ బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి సొంత ఇల్లు, ఆయన సోదరుడి ఇల్లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని.. వాటిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుపై కేటీఆర్ వ్యంగ్య బాణాలు సంధించారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులు కావస్తున్నా అతీగతీ లేదని విమర్శించారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం, రైతులకు పంట బోనస్, మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

## ఎఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

మొదటిపేజీ తరువాయి
 కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదర్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేవారు. రాష్ట్రంలో పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ అని విమర్శించారు. 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా వరలక్ష్మి డైరీ నడుస్తుంటే చర్యలేవి ? తనిఖీలు ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు .. పూర్తి నిర్లక్ష్యమని అన్నారు. సైతాన్ సైన్యానికి ఆపద వస్తే తప్పా జగన్ మోహన్ రెడ్డి సైతం బయటకు రారని ఆరోపించారు.

## కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే...

మొదటిపేజీ తరువాయి


కొత్త సవాళ్లను ఎదుర్కోవాలంటే.. పోలీసు అధికారులు అప్‌గ్రేడ్ కావాలన్నారు.
" సమస్యను బాగా అర్థం చేసుకుంటే సగం పరిష్కార మార్గం దొరికినట్లే. రాష్ట్రమైనా.. దేశమైనా అభివృద్ధి చెందాలంటే శాంతి భద్రతలు బాగుండాలి. శాంతిభద్రతలు బాగున్న రాష్ట్రాలకే పెట్టుబడులు బాగా వస్తున్నాయి. దేశ జనాభాలో 2.5శాతం ఉన్న తెలంగాణ.. దేశ జీడీపీకి 5శాతం వాటాను అందిస్తోంది. దేశ జీడీపీకి తెలంగాణ వాటా 10శాతానికి చేరాలనేది మా ఆశయం. దేశ రాజధాని దిల్లీ అత్యంత తీవ్రమైన కాలుష్యాన్ని ఎదుర్కొంటోంది. బెంగళూరును ట్రాఫిక్ సమస్య వేధిస్తోంది. ముంబయి, చెన్నై నగరాలు వరద సమస్యను ఎదుర్కొంటున్నాయి. పాలకుల దూరదృష్టి లేకపోవడం వల్లే ఇలాంటి సమస్య వస్తోంది. ప్రతి ఒక్కరూ లక్ష్యాలు నిర్దేశించుకొని పని చేయాలి. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోని వారితో ఎక్కువగా టచ్‌లో ఉండాలి. వారితో స్నేహంగా మెలిగి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## యుద్ధమొస్తే చమురు మంటలే.. మళ్లీ 1973 నాటి పరిస్థితులు?

మొదటిపేజీ తరువాయి
**చమురు ధరలు 300%పైకి**
ప్రపంచ చమురు వాణిజ్యంలో అతిపెద్ద సంక్షోభంగా 1973ని వ్యవహరిస్తారు. అరబ్-ఇజ్రాయెల్ యుద్ధం సమయంలో ఈ పరిస్థితి నెలకొంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా వ్యవహరించిన అమెరికా, నెదర్లాండ్స్, పోర్చుగల్, దక్షిణాఫ్రికా...తదితర దేశాలపై ఒపెక్ దేశాలు చమురు కొనకుండా ఆంక్షలు విధించాయి. చమురు ఉత్పత్తిని తగ్గించాయి. దీంతో అంతర్జాతీయంగా చమురు ధరలు భగ్గుమన్నాయి. ఆయా దేశాల్లో ద్రవ్యోల్బణం పెరిగింది. పెట్రోల్, డీజిల్‌కు తీవ్ర కొరత ఏర్పడింది. అప్పట్లో ఒక్కో బ్యారెల్ 3 డాలర్లు ఉండగా.. ఆంక్షల ఫలితంగా 12 డాలర్లకు చేరింది. శాంతి చర్చల తర్వాత మళ్లీ చమురు ధరలు దిగొచ్చాయి.

**మరికొన్ని సందర్భాలు..**
1978-79లో ఇరాన్‌లో నెలకొన్న ఇస్లామిక్ విప్లవం సమయంలోనూ చమురు ధరలు భగ్గుమన్నాయి. అప్పట్లో 14 డాలర్లుగా ఉన్న చమురు ధర 39 డాలర్లకు చేరింది. ఏకంగా 180 శాతం మేర పెరిగింది.
1980-1981లో ఇరాన్- ఇరాక్ మధ్య యుద్ధ సమయంలోనూ చమురు ధర 25 శాతం మేర పైకెగసింది.
1990-91 మధ్య జరిగిన గల్ఫ్ యుద్ధం సమయంలో చమురు ధరలు 140 శాతం మేర పెరిగాయి. బ్యారెల్ ముడి చమురు 17 డాలర్ల నుంచి 41 డాలర్లకు చేరింది.
2011లో లిబియా అంతర్యుద్ధం సందర్భంలో చమురు ధర 30 శాతం పెరిగింది.
2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధ సమయంలో 75 డాలర్లుగా ఉన్న చమురు ధర 130 డాలర్లకు చేరింది. తర్వాత కాస్త తగ్గుముఖం పట్టి 85 డాలర్లకు దిగొచ్చింది.
ఇప్పుడెందుకు ఆందోళన
1973 యుద్ధ సమయంలో ప్రపంచ చమురు సరఫరాపై 7-9 శాతం మేర ప్రభావం పడింది. రోజుకు సగటున 4 నుంచి 5.5 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా కొరత ఏర్పడింది. ప్రస్తుతం హార్మూజ్ మూసివేత వల్ల రోజుకు 20 మిలియన్ బ్యారెళ్ల చమురు సరఫరా అంటే.. ప్రపంచ చమురు వినియోగంలో 20 శాతంపై ప్రభావం పడుతోందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. హార్మూజ్ మూసివేత ఇలానే కొనసాగితే దీర్ఘకాలంలో చమురు ధరలు మరింత భగ్గుమనే పరిస్థితులు ఉంటాయని పేర్కొంటున్నారు. బ్యారెల్ ధర 145 -150 డాలర్లకు చేరే అవకాశం ఉందని చెబుతున్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలు దీర్ఘకాలం కొనసాగితే బ్యారెల్ చమురు 150 డాలర్లకు చేరొచ్చని ఖతార్ మంత్రి సాదద్ అల్ కాబీ సైతం పేర్కొన్నారు. దీనివల్ల చమురు దిగుమతులపై ఆధారపడే దేశాల్లో ద్రవ్యోల్బణం మరింత పెరుగుతుంది. ఒకవేళ పరిస్థితులు సద్దుమణిగితే చమురు సరఫరా పునరుద్ధరణ జరిగి ధరలు దిగి వస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. 1973 నాటి పరిస్థితులు తలెత్తడం అనేది యుద్ధం ఇంకెంతకాలం కొనసాగుతుందనే దానిపై ఆధారపడి ఉంటుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

# ఇరాన్ వార్..

## ఆ చిన్న ద్వీపాన్ని టచ్ చేయని ట్రంప్..?

మొదటిపేజీ తరువాయి
**ఏంటీ ఖర్గ్ ఐలాండ్..?**
పశ్చిమాసియాలోని పర్షియన్ గల్ఫ్‌లో ఒక చిన్న ద్వీపమే ఖర్గ్. ఇరాన్ తీరానికి 25 నుంచి 30 కి.మీ.దూరంలో ఉంది. వైశాల్యపరంగా చిన్నదే అయినా.. ఇరాన్ ఆర్థిక వ్యవస్థలో మాత్రం దీనిపాత్ర వెలకట్టలేనిది. ఇది ఆ దేశానికి ప్రధాన చమురు ఎగుమతి టర్మినల్‌గా ఉంది. 90 శాతం ఎగుమతులను నిర్వహిస్తోందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అక్కడి లోడింగ్ టెర్మినళ్లు రోజుకు ఏడు మిలియన్ బ్యారెళ్ల చమురును హ్యాండిల్ చేస్తున్నాయి. 1960ల నుంచి ఇక్కడ విదేశీ పెట్టుబడులు పెరగడంతో.. ఇరాన్ ఇంధన ఎగుమతులకు కీలకంగా మారింది. ఆ దేశ చమురు క్షేత్రాలకు, అంతర్జాతీయ మార్కెట్లకు మధ్య ప్రధానమైన లింక్‌గా మారిపోయింది.

**చమురు కల్లోలం**
ఇక ఈ యుద్ధంలో అమెరికా, ఇజ్రాయెల్ బలగాలు ఇరాన్ (×తీఖఅ) వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, క్షిపణి స్థావరాలు, సైనిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకున్నాయి. కానీ ఖర్గ్‌ను మాత్రం ముట్టుకోలేదు. ఈ దీవిపై దాడి చేసినా.. అంతరాయం కలిగించినా ఇరాన్ ఎగుమతి సామర్థ్యం తీవ్రంగా దెబ్బతింటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. అలాగే ఇది హార్మూజ్ జలసంధికి అతి సమీపంలో ఉంటుంది. దీంతో ప్రపంచ చమురు ధరలు అమాంతం పెరగొచ్చని, ఇంధన ట్యాంకుల రాకపోకలకు అంతరాయం కలగడానికి కారణం కావొచ్చని విశ్లేషకులు చెప్తున్నారు.
ట్రంప్, నెతన్యాహు సేనలు ఇరాన్‌పై మూకుమ్మడి దాడి చేస్తున్నప్పటికీ.. ఆర్థికంగా చితికిపోయిన ఇరాన్ మాత్రం లొంగడంలేదు. ఈ యుద్ధంలో దూకుడుగా వ్యవహరిస్తూ అగ్రరాజ్యానికి సవాలు విసురుతోంది. మరోవైపు పశ్చిమాసియా దేశాలను ఇబ్బందికి గురిచేస్తోంది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ఈ ఖర్గ్‌పై దాడి చేస్తే.. దాని పోరాట సామర్థ్యాన్ని దెబ్బతీయొచ్చని ట్రంప్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. దానిని టార్గెట్ చేస్తే.. చమురు ఆదాయానికి గండిపడుతుందని భావిస్తున్నట్లు సమాచారం. విస్తారమైన చమురు వనరులను ప్రభుత్వం నియంత్రణ నుంచి బయటకు తీసుకురావడానికి, ఈ ఘర్షణ సమయంలో ఆర్థిక ఒత్తిడి తీసుకురావడానికి వీలవుతుందని యూఎస్ అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది.
ఖర్గ్‌ను అమెరికా టార్గెట్ చేస్తే, గల్ఫ్ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీయొచ్చని, ప్రపంచ ఇంధన మార్కెట్లకు అంతరాయం కలుగుతుందనే తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై దాడి జరిగితే.. యుద్ధం దశ మారవచ్చని, ఇప్పటికే భగ్గుమంటున్న చమురు ధరలు మరింత పెరిగేందుకు దారి తీయవచ్చని ఆర్థికరంగ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## వైకాపా హయాంలోని తప్పులను సరిదిద్దుతున్నాం: సీఎం చంద్రబాబు



నంద్యాల: వైకాపా హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసినట్లు గుర్తు చేశారు. రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నామని, భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు." గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని కల్తీ చేసి వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా? తిరుమల ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూశారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించను. ఇతర మతాల సంప్రదాయాలను కాపాడతాం. కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతా కల్తీ.. కుంభకోణాలే. ముఠాలు వద్దు.. గ్రామాల ప్రశాంతతే ముద్దు అని అందర్నీ కలిపా. రౌడీయిజం, ముఠా కక్షలు లేకుండా చేశాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా. ఉద్యానవనంగా చేసి చూపిస్తాం. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

# దేవరకొండను మాడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం:నేనావత్ బాలు నాయక్

- ●త్రాగు నీరు, పారిశుధ్య పనులకు అధిక ప్రాధాన్యత
- ●అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అద్భుత పాలన అందించాలి.
- ●దేవరకొండ పట్టణ ప్రజలకు నిజాయితీగా సేవలు అందించాలి.

జన సముద్రం న్యూస్ మార్చి 9.దేవరకొండ. జిల్లా. నల్గొండ

దేవరకొండ మున్సిపాలిటీ మొదటి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమీషనర్ పూర్ణ చందర్ తో కలిసి పాల్గొన్న దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.

మున్సిపల్ చైర్పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగు నీటి సరఫరా,



పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.పార్టీలకు అతీతంగా దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని అన్నారు.దేవరకొండ ను 'మోడల్ మున్సిపాలిటీ'గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.అండర్ డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు.

పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పేదలు,



మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.పట్టణ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా, జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, నేను, ఎమ్మెల్యే ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే మరిన్ని నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కనీషనర్ పూర్ణ చందర్,మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జువేరియా తబస్సుం, మున్సిపల్ ఏ ఈ రాజు,కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి రైతువేదికలో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం

ఎల్కతుర్తి మార్చి 09(జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంగళవారం ఉదయం 11.00 గంటలకు ఎల్కతుర్తి రైతువేదికలో సమావేశం నిర్వహించనున్నారు.ఈ సమావేశానికి మండలంలోని సమస్త సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు హాజరు కావాల్సిందిగా కోరారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, పంచాయతీ పరిపాలనకు సంబంధించిన అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరగనున్నట్లు తెలిపారు.మంత్రి క్యాంప్ కార్యాలయం నుండి వచ్చిన సమాచారం మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎల్కతుర్తి ఎంపీడీవో ఎన్. విజయకుమార్



వెల్లడించారు. కావున సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన సూచించారు.

# రైతులను ముంచుతున్న ఫర్టిలైజర్ షాప్ యజమానులు....

- 266,రూ యూరియా బస్తా 300 రూపాయలకు అమ్ముతున్నారు..
- కలెక్టర్ ప్రతిమ సింగ్ కు ఫిర్యాదు చేసిన అప్పాజీపల్లి గ్రామస్తులు....
- అధిక ధరలకు విక్రయిస్తున్న వారి లైసెన్సులు రద్దు చేయండి జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

మెదక్ జిల్లా, ప్రతినిధి, మార్చి 09 ( జన సముద్రం న్యూస్):-

మెదక్ జిల్లా కొల్చారం మండలంలో ఉన్న ఫర్టిలైజర్ షాపుల యజమానులు రసీదులలో యూరియా బస్తా 266, రూపాయలకు అమ్ముతున్నట్లు నమోదు చేస్తూ మూడు వందలకు విక్రయిస్తున్నారని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ కు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం కొల్చారం మండలం అప్పాజీ పల్లి లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పంటల నమోదు యాప్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ తో కలిసి జిల్లా



కలెక్టర్ ప్రతిమాసింగ్ వచ్చారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మండలంలోని రంగంపేట, దుంపలకుంటలోని ఎరువుల దుకాణాలకు గత రెండు రోజుల క్రితం యూరియాసరఫరా కాగా బస్తా 300 రూపాయలు చొప్పున విక్రయించారని, ఈ విషయమై మండల వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వెంటనే సంబంధిత ఎరువుల దుకాణాల లైసెన్సులు రద్దు చేయాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ను ఆదేశించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే పంట వివరాలను నమోదు

- మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్...

మెదక్/ కొల్చారం, మార్చి09 ( జనసముద్రం న్యూస్):-

రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే పంట వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ వ్యవసాయ అధికారులకు సూచించారు. మే 10 వ తేదీ లోపు అన్ని పంటల నమోదుకు చివరి తేదన్నారు. కొల్చారం మండలం అప్పాజీ పల్లి లో పంట నమోదు యాప్ పనితీరును క్షేత్రస్థాయిలో కలెక్టర్ పంట పొలాలకు వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల నమోదుకు వ్యవసాయ శాఖ గ్రామ స్థాయిలో ప్రయివేట్ సర్వేయర్ల ద్వారా డిజిటల్ పంట సర్వే కి శ్రీకారం చుట్టింది. జియో-రిఫరెన్స్ చేయబడిన కాడాస్ట్రల్ మ్యాప్లు వున్న గ్రామాలలో ప్రయివేట్ సెర్వేయేర్లు కేంద్ర ప్రభుత్వం యాప్ లో పంట నమోదు చేస్తారు.



కాడాస్ట్రల్ మ్యాప్ అందుబాటులో లేని గ్రామాలలో మండల వ్యవసాయ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ యాప్ ) లో పంట నమోదు చేస్తారు అన్నారు. ప్రతి రైతు పొలం వద్దకు (వాలంటీర్) అధికారి ప్రత్యక్షంగా వెళ్లి ఫోటోలు తీసి అక్కడ నుంచే ఆన్లైన్లో నమోదు అప్లోడ్ చేసేందుకు క్రాప్ బుకింగ్ పేరుతో మొబైల్ యాప్ తీసుకువచ్చిందన్నారు పంట నమోదు వివరాలను మొబైల్ యాప్ ద్వారా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. రైతులు ఏపంట వేశారు? వాటికి ఏమైనా తెగుళ్లున్నాయా? అనేది గుర్తించి తీసిన ఫొటోను అక్కణ్నుంచే యాప్లో అప్లోడ్



చేస్తున్నట్లు వివరించారు.. జియో ట్యాగింగ్ ద్వారా ఆ సర్వే నంబరు పొలం నుంచే అప్లోడ్ చేశారా? లేదా అనేది వ్యవసాయశాఖ గుర్తిస్తుందని చెప్పారు. జిల్లాలో 2,85,774 ఎకరాలకు గాను ఇప్పటి వరకు 39827 ఎకరాలు నమోదు చేసినట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, కొల్చారం వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, ఏవోలు అప్పాజీపల్లి సర్పంచ్ వెంకట్ గౌడ్( గజిని) పంచాయతీ కార్యదర్శి సబిత గ్రామ రైతులు పాల్గొన్నారు.

# దివ్య భద్రాద్రిలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న పుణ్యగోదావరిహారతి కిపెరుగుతున్నభక్తుల రాక





జన సముద్రం న్యూస్ మా ర్చి 9 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యం లో దివ్య క్షేత్రం భద్రాచలంలో ప్రవహిస్తున్న పుణ్య గోదావరి నదికి శ్రీరామునికి బహు ప్రీతికరమైన ఆదివారం నాడు గోదావరి నదీహారతి నిర్వహించడం జరుగుతోంది. ప్రతి ఆదివారం గోదావరి స్నాన ఘట్టాల వద్ద జరుగుతున్న గోదావరి నదీహారతికార్యక్రమానికి గ్రామపంచాయతీ, రెవెన్యూ, దేవాదాయ మొదలగు శాఖల సిబ్బంది, మరియు స్థానిక పురోహిత సంఘం వారు సహకరిస్తుండడంతో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతిని చూడడానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. 8వ తేదీ ఆదివారం జరిగిన గోదావరిహారతి ని రామాలయం ఈవో దామోదర్ రావు, డి. ఈ రవీంద్ర మొదలగువారు పాల్గొని వీక్షించారు. మార్చి 15వ తేదీ ఏకాదశి ఆదివారం జరుగుతున్న ఈ పుణ్య కార్యం గోదావరి నదీ హారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు హైదరాబాద్ కు చెందిన శ్రీ వాగ్దేవి కళా సమితి అధ్యక్షులు నెల్లుట్ల. శ్రవణ్ కుమార్ గారిచే నాదో పాసన, మరియు సాయంత్రం 5.30 కి డా,శ్రీమతి సింధూజ బృందం వారిచే కూచిపూడి నృత్యం, రాత్రి 7.00 ప్రియా సిస్టర్స్, విద్వాన్ శ్రీమతి షణ్ముఖ ప్రియ, విద్వాన్ శ్రీమతి హనిప్రియ వారిచే కర్ణాటక సంగీత కచేరి జరుగును. ఐ టి సి సారపాక, కళ్యాణి గ్రూప్ (భారత్ పోర్ట్ లిమిటెడ్) పూణే, మరియు స్థానిక అధికారులు సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలియ చేశారు.

రామవఝుల. రవికుమార్ ఆధ్వర్యంలో పురోహితులు గోదావరి హారతి విశేషాలను, సంబంధించిన విశిష్టతను భక్తులకు తెలిపి, గణపతి పూజ, దీపోత్సవం భక్తులచే వెలిగింప చేసి, భక్తులు స్పృశించినపూజా ద్రవ్యాలతో, శ్రీరాముని కి, గోదావరి నదికి అష్టోత్తర శతనామార్చన చేసి, లోక కళ్యాణార్థం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యములో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రామానుగ్రహంతో గోదావరి మాత ఆశీస్సులు పొందుతున్నారని పురోహితులు తెలిపారు.అనంతరం శాంతి మంత్ర పఠనం జరిపి గోదావరి హారతి కార్యక్రమాన్ని ముగించడం, భక్తులకు ప్రసాదం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమానికి పూజా సామాగ్రి రెడీమేడ్ బట్టల షాప్ అసోసియేషన్ భద్రాచలం వారు అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాలయం ఈవో దామోదర్ రావు దేవస్థానం డి ఈ రవీందర్, తహసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు, పురోహితులు సురేష్ శర్మ,అశోక్ కుమార్ శర్మ, పవన్ కుమార్ శర్మ, వీరభద్ర శర్మ, రామాచార్యులు, ప్రసాద్ శర్మ, ఫణి కుమార్ శర్మ, కాదంబరి.కృష్ణ శర్మ, తేజ శర్మ, హారతులు సమర్పించగా,స్వచ్ఛంద సంస్థలు, స్థానికులు మరియు , అధిక సంఖ్యలోభక్తులు ప్రతి ఆదివారం పాల్గొ 0 టున్నారని నిర్వాహకులు తెలిపారు.

# ఎస్ ఎల్ బిసి ప్రాజెక్ట్ పూర్తి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం:దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

- ●SLBC ప్రాజెక్ట్ ద్వారా దేవరకొండ కు 50,000 వేల ఎకరాకు సాగునీరు.
- ●నిర్విఘ్నంగా దేవరకొండ నియోజక వర్గం అభివృద్ధి
- ●ప్రజా ప్రభుత్వంలో ప్రతి సెంటుగుంటకు సాగునీరు
- ●10కోట్ల రూపాయలతో 10,000మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వ్యవసాయ గోదాం

జన సముద్రం న్యూస్ మార్చి 9.దేవరకొండ. జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలోని 11వ వార్డు శేరిపల్లి రోడ్డు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ నిధుల నుండి మంజూరైన 10కోట్ల రూపాయలతో



10, 000మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నూతనంగా నిర్మించనున్న వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు.అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రైతులకు మౌలిక వసతులు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు మరియు వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సదుపాయం కల్పించడంలో ఈ గోదాం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం



చేశారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు.గోదాం నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలో నిర్వహించిన 5కే రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు,పట్టణ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన మట్ట రామస్వామి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందజేత

●బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య



వెల్దండ,మార్చి,10(జనసముద్రం న్యూస్)

మండలం కేంద్రానికి చెందిన మట్ట రామస్వామి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగల జోగయ్య,సోమవారం మృతని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మృతుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు లింగ ముదిరాజ్,నిరంజన్ మాజీ ఉప సర్పంచ్ నిరంజన్,వార్డు సభ్యులు శేఖర్,రాజు,నాయకులు నాగయ్య,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు తక్షణ పరిష్కారానికి ప్రత్యేక చర్యలు,

**గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యల పరిష్కారంకు ఆదేశాలకు**

**కార్యాలయాల్లో పెండింగ్ ఫైలు క్లియర్ చేయాలి, సానిటేషన్ నిర్వహించాలి,**

**అధికారులు హాస్టల్స్ తనిఖీ చేసి పిల్లలతో కలిసి భోజనం చేయాలి, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనసముద్రం న్యూస్ మార్చి 9

సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్,అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,(రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లా అధికారులు, సంబంధిత మండలాల నుండి గూగుల్ మీట్ ద్వారా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు,

వివిధ సమస్యలపై ప్రజల చేసుకున్న దరఖాస్తులను సానుకూలంగా వింటూ సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు, స్వయంగా, సోమవారం వినూత్న రీతిలో మండల ప్రధాన కార్య స్థానం నుండి తహసీల్దారులకు గూగుల్ మీట్ ద్వారా ఆదేశాలు జారీ చేసి సమస్యను పరిష్కరించాలని తెలిపారు,ప్రజలు చేస్తున్న న్యాయమైన సమస్యలల దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే



పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల సిఫారసు చేయాలని లేదా సరియైన విధంగా సూచనలు, సలహాలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు,ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పెండింగ్ ఫైల్ లను క్లియర్ చేయాలని, పరిసరాలను పరిశుభ్రముగా ఉంచుకుంటూ, అనవసరమైన స్క్రాప్ ను ఖండం చేయాలని, అట్టి నివేదికను ప్రతిరోజు సమర్పించాలని అధికారులను ఆదేశించారు,

మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత సిబ్బంది తరచుగా వారికి కేటాయించిన వసతి గృహాలు, హాస్టలను విద్యాసంస్థలను తనిఖీ చేస్తూ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వసతి గృహాలలో సౌకర్యాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,

ఈ సందర్భంగా ఇనుగుర్తి మండలం లాలుతండ కు చెందిన గుగులోతు సత్తి గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న ఇనుగుర్తి శివారులోని తమ భూమికి ఆర్.ఓ.ఎఫ్.ఆర్. కింద సర్వే చేయించి పట్టా చేపించి ఇప్పించగలరని కోరారు.కేసముద్రం మండలం గాంధీనగర్ కు చెందిన భూక్య హుస్సేనీ తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అట్టి ఇల్లును బేస్ మెంట్ వరకు నిర్మించుకున్నానని, అట్టి బేస్ మెంట్ ను పరిశీలించి తనకు బిల్లును మంజూరు చేయాలని కోరారు.బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన భారతి తాము భార్య భర్తలము ఇద్దరము దివ్యాంగులమని ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు చేసుకోగా తమకున్న దివ్యాంగుల వాహనము నాలుగు చక్రాల వాహనముగా నమోదై ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో తమరి వద్ద పెండింగ్ లో ఉందని విచారించి సమస్య పరిష్కరించాలని కోరారు.నెల్లికుదురు మండల కేంద్రానికి చెందిన రాగిపల్లి వెంకటేశ్వర్లు నెల్లికుదురు గ్రామ శివారులో తమ తండ్రికి చెందిన సర్వే నెంబర్ 2015-16 సంవత్సరం వరకు తమ తండ్రి పేరు మీద రికార్డులో ఉండి 2016-24 సంవత్సరం ఇతరుల పేరుపై రికార్డు చూపిస్తుందని అట్టి రికార్డును సరిచేయగలరని కోరారు.జిల్లా వ్యాప్తంగా ( 136 ) దరఖాస్తులు వచ్చాయని వాటి పరిష్కారం నిమిత్తం తగు సూచనలు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు,లీగల్ సెల్ ద్వారా న్యాయ సలహాలు సూచనలు సమస్యల పరిష్కారం కోసం (5) దరఖాస్తులు వచ్చాయని వారికి సరియైన పరిష్కారం చూపి పంపడం జరిగింది. ప్యార లీగల్ వాలంటరీ విజయ్ కుమార్ తెలిపారు,ఈ ప్రజావాణి కార్యక్రమంలో తొర్రూరు రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, జెడ్పి సీఈవో పురుషోత్తం,అన్ని విభాగాల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు,గూగుల్ మీ ద్వారా తహసిల్దారులు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రెండు పడక గదల ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**

జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్,మార్చి 9,

నిరుపేదల సంక్షేమంలో భాగంగా రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు.కాగజ్ నగర్ మండలం బారిగాం గ్రామంలో నిర్మిస్తున్న రెండు పడక గదల ఇండ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు పడకగదుల నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పూర్తి అయిన ఇండ్లలో విద్యుత్ సౌకర్యం, చిన్న పనులు, వీధి దీపాలు, త్రాగునీరు, మురుగు కాలువలు, అంతర్గత రహదారుల పనులను త్వరగా పూర్తి చేయాలని



తెలిపారు. మొత్తం మంజూరైన 480 ఇండ్లకు 192 ఇండ్లు బేస్మెంట్ దశలో ఉండటానికి గల కారణాలను గృహ నిర్మాణ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన 288 ఇండ్లు తుది దశలో ఉన్నందున పనులు పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని తెలిపారు. అనంతరం కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం అవడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులపై ఎలాంటి ఒత్తిడి లేకుండా వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సిద్ధం చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు సబ్జెక్టులపై విద్యార్థులకు గల అనుమానాలను నివృత్తి చేస్తూ పరీక్షలు అంటే భయం లేకుండా చేయాలని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వంటశాల, తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు సులభంగా జీర్ణమయ్యే ఆహారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ పి.డి. ప్రకాష్ రావు, తహసిల్దార్ మధుకర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనసూయ దశదినకర్మ కార్యక్రమాలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

జనసముద్రం న్యూస్

అశ్వారావుపేటలో సేవా కార్యక్రమాలతో విశేష గుర్తింపు పొందిన అమ్మ సేవాసదనం వ్యవస్థాపకురాలు కూరపాటి అనసూయ ఇటీవల అకాలమరణం చెందడంతో

వారి దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని అనసూయ చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనసూయ కుటుంబ సభ్యులు ప్రకట సానుభూతి తెలిపారు అనంతరం ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ అన్ని ఉండి అనాధలై తల్లిదండ్రులను చూడకుండా వదిలేసిన వృద్ధులకు అమ్మలా ఆశ్రమం కల్పించి అక్కున చేర్చుకున్న ఆశ్రమలు నిర్వాహకురాలు కూరపాటి అనసూయ అమ్మ



సేవా సదన్ అనే పేరుతో వృద్ధ శ్రమాన్ని స్థాపించి పేదలకు వృద్ధులకు సేవలు అందించిన అనసూయ లేని లోటు తీర్చలేనిదని అన్నారు. సేవ చేయడం అనేది అందరికీ సాధ్యం కాదని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొంటూ ఆశ్రమాన్ని నడిపిస్తూ అందరూ మనలను పొందాలని ఎమ్మెల్యే కొనియాడారు ఆమె చేసే సేవలకు తన వంతు సహాయంగా మండలంలోని అల్లిగూడెం ఆశ్రమ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి 10 లక్షల రూపాయలను నా గ్రాంట్ నుండి అందజేయడం జరుగుతుందని అన్నారు. ఆశ్రమం నిర్మాణానికి పార్టీలు అతీతంగా ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడు, తాడేపల్లి రవి, ఉపాధ్యాయుల సూర్యప్రకాష్ రావు, మాజీ జెడ్పిటిసి అంకత మల్లికార్జునరావు, ఆకుల శ్రీను, మాధురి మధు, దామెర బాబి, కొట్టే శ్రీనివాసరావు, సూరిబాబు, చిన్నంశెట్టి సురేష్, చీమకుర్తి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య పోలేపాక వారి పితృదేవుడికి వీడ్కోలు!

**బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడి తండ్రి దశదిన కర్మలో ఘన నివాళు లర్పించిన చిలువేరు సమ్మయ్య గౌడ్.**

**ఆదర్శప్రాయుడైన తండ్రిని కోల్పోవడం పూడ్చలేని లోటు - పలువురు ప్రముఖుల ఆవేదన**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 9

మహబూబాబాద్ జిల్లా

కేసముద్రం మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మి సాయి గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన పోలేపాక శంకర్ (పి.హెచ్.సి రాష్ట్ర కార్యదర్శి) పోలేపాక నాగరాజు (బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు) ల పితృదేవుడి 10వ



రోజు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆత్మీయుల సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, దివంగత ఆత్మకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. "తండ్రి కోల్పోవడం అనేది ఏ బిడ్డకైనా తీరని వేదన. సమాజం పట్ల బాధ్యత కలిగిన బిడ్డలను తీర్చిదిద్దిన ఆయన జీవితం ఎంతో ధన్యం. తన క్రమశిక్షణతో, విలువలతో కుటుంబాన్ని ఉన్నత స్థితికి చేర్చిన ఆయన స్మృతి చిరకాలం నిలిచిపోతుంది" అని కొనియాడారు. అనంతరం శోకతప్త హృదయంతో ఉన్న పోలేపాక కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యాన్ని ప్రసాదించారు..

ఈ నివాళి కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సర్పంచ్ రాంచందర్, మాజీ ఎంపీటీసీ బాలు నాయక్, మాజీ సర్పంచ్ ఐతే సారయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటేష్, కొలిపాక వెంకన్న, ఎల్ఐసీ ఆనంద్, ముఖేష్, రవి నాయక్,ఇస్లావత్ చందు తదితరులు హాజరై మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పారిశుద్ధ్యం పనులను నిర్లక్ష్యం చేయొద్దు

వెల్దండ,మార్చి,10(జనసముద్రం న్యూస్)

చేర్యాకర్ లో పేరుకుపోయిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసు తెలిపారు, సోమవారం గ్రామంలోని 7వ వార్డులో వార్డు మెంబర్ కేశమని పూజ మరియు సర్పంచ్ శ్రీనివాసులు పర్యటించి పారిశుద్ధ్య కార్మికులతో డ్రైనేజీలు, వీధులను శుభ్రం చేయించారు,చెత్త చెదరాన్ని తొలగింపజేశారు, వార్డ్ మెంబర్ కేశమోని పూజ,సర్పంచ్ శ్రీనివాసు మాట్లాడుతూ పారిశుధ్యం పనులను సమర్థవంతంగా చేపట్టాలని, చెత్త సేకరణలో అశ్రద్ధ చేయొద్దని సూచించారు, ప్రజసమస్యల



పరిష్కారానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు,కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండలు, సెక్రటరీ హరణి, అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆరాధన ఉత్సవం సన్మాన కార్యక్రమం

జన సముద్రం న్యూస్ మార్చి 10 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి రిపోర్టర్ అల్వాల రవి

శ్రీ రామకృష్ణ సేవా సమితి హుజూర్నగర్ వారు ఎన్సీ రంగాచార్యులు గారు ఆధ్వర్యంలో త్యాగ శ్యామ దీక్షిత సంగీత ఆరాధన ఉత్సవములు అత్యంత వైభవంగా నిర్మించినారు విజయవాడ తమిళనాడు శ్రీరంగం నుంచి వచ్చిన కళాకారులు పాల్గొని సంగీతం యొక్క ప్రాముఖ్యత తెలిపి సంగీత కార్యక్రమం నిర్వహించారు డాక్టర్ ఎన్సీ రంగాచార్యులు గారు ఎన్ సి ఆర్ సంగీత పరిషత్తు వారి కార్యకర్తల ద్వారా సంగీతమే కనుపరు వివరాలు తెలిపారు రామకృష్ణ సేవా సమితి కార్యదర్శి శ్రీ దేవులపల్లి సుబ్రహ్మణ్యం గారు శాలువ పూలమాలలతో సత్కరించి మెమొంటో అందజేసినారుఈ కార్యక్రమంలో శ్రీ బొంతరామిరెడ్డి వంకాయల రామలింగయ్య లాయర్ సుందర్ గారు వెన్న పద్మ గుండా ఆండాలుపాల్గొన్నారు



# గోపాల్పూర్‌లో వారసంత ప్రారంభం -- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచన

ఎల్కతుర్తి మార్చి 09 (జనసముద్రం)

ఎల్కతుర్తి భీమదేవరపల్లి మండలాల ప్రజలకు గోపాల్పూర్ గ్రామ పంచాయతీ ముఖ్య ప్రకటన విడుదల చేసింది. గోపాల్పూర్ గ్రామంలో ప్రతి బుధవారం వారసంత (అంగడి) నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం తెలిపారు.గ్రామంలోని శివాలయం వద్ద ఉన్న బతుకమ్మ ఆట స్థలంలో ప్రతి బుధవారం ఉదయం గొర్రెలు, మేకలు తదితర పశువుల క్రయవిక్రయాల కోసం వారసంత ఏర్పాటు చేయనున్నారు. అలాగే సాయంత్రం సమయంలో కూరగాయలు, చిరుధాన్యాలు మరియు ఇతర వస్తువుల క్రయవిక్రయాల కోసం పాత పాల కేంద్రం నుండి పొదుపు సంఘాల ఆవరణలో ప్రత్యేకంగా అంగడి




నిర్వహించనున్నారు.ఈ వారసంత 11-03-2026 తేదీన ఉదయం 9.00 గంటల నుండి ప్రారంభమవుతుందని అధికారులు వెల్లడించారు. ఈ అంగడిని వర్తకులు, వ్యాపారులు మరియు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు పాలకవర్గం కోరారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా 2ఖ రన్

జనసముద్రం న్యూస్, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్, మార్చి 9 :

కాగజ్‌నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం 2కే రన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం 99 రోజుల కార్యాచరణలో భాగంగా జరిగింది.ఉదయం తెలంగాణ చౌరస్తా నుంచి ప్రారంభమైన రన్ రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ షహీన్ సుల్తానా, వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ప్రారంభించారు.రన్ అనంతరం గాంధీ పార్క్‌లో చెత్తతో కంపోస్ట్ తయారీ విధానాన్ని ప్రారంభించారు. చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువుగా మార్చడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని అధికారులు తెలిపారు. అలాగే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చెత్తను ఎక్కడ పడితే




అక్కడ వేయకుండా మున్సిపాలిటీ నియమాలను పాటించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎమ్మాజీ శారద, కచ్చకాయల జ్యోతి, కావేటి విజయ్ కుమార్, వాసిమున్నిస, పెండోర్ మాణిక్యారావు, అలాగే ఆర్‌పీలు, ఎస్‌హెచ్‌జీ మహిళలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభానికి ముస్తాబైన నల్లచెరువు పార్కు బండి రమేష్

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మార్చ్ 10

కూకట్పల్లి రానున్నారు.ఆక్రమణలను తొలగించి హైడ్రా అభివృద్ధి చేసిన నల్లచెరువు పార్కును సోమవారం రోజున ప్రారంభించనున్నారు ఇనపద్యంలో ఇక్కడ ముఖ్యమంత్రి రాక సందర్భంగా సభాస్థలి ఏర్పాట్లను ఆహుతులు కూర్చునేందుకు ఏర్పాట్లను టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి



పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు కుంటలు చెరువులు చెరువు శిఖం భూములు ఎవరు ఆక్రమించిన వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు. వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రిజర్వేషన్లు ఇంకెంత కాలం అనే వాళ్లకు ఇదే(నా) సమాధానం.....

**భారత దేశానికి రిజర్వేషన్లు, ఉచితాల కన్న యువశక్తి బలోపేతం, సహజ వనరుల వినియోగం, దేశ అభివృద్దే ముఖ్యం.**

**అందుకే యువశక్తికి కావాలి 'వృత్తి' భరోసా!**

**వ్యాసకర్త: డాక్టర్ నెహ్రూ, రిటైర్డ్ మెడికల్ సూపరింటెండెంట్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 9

మహబూబాబాద్ జిల్లా లో

భారతదేశం నేడు ఒక విచిత్రమైన సంకట స్థితిలో ఉంది. ఒకవైపు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశంగా గర్వపడుతున్నాం, మరోవైపు అదే యువత ఉపాధి లేక, దిశానిర్దేశం కరువై నిరాశ నిస్పృహల్లో కూరుకుపోవడం చూస్తున్నాం. గత 60 ఏళ్లుగా రాజకీయాలను, అధికార యంత్రాంగాన్ని అత్యంత దగ్గరగా గమనించిన వ్యక్తిగా.. నేటి విద్యావిధానం, ప్రభుత్వాల ప్రాధాన్యతలు యువతను ఏ తీరానికి చేరుస్తున్నాయో విశ్లేషించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను.

### డిగ్రీల వెల్లువ.. ఉపాధి కరువు

గత నాలుగు దశాబ్దాలుగా చదువుపై సామాన్యుల్లో మక్కువ పెరిగింది. వ్యవసాయం చేసుకునే తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను బడికి పంపారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలే మేధావులను తయారు చేసే కర్మాగారాలుగా ఉండేవి. కానీ, క్రమంగా అక్కడ వసతులు తగ్గడం, ప్రైవేటు సంస్థల ఆర్భాటం పెరగడంతో విద్య ఒక ఖరీదైన వ్యాపారంగా మారింది. నేడు దేశంలో డిగ్రీలు, పీజీలు, పీహెచ్‌డీల సంఖ్య విపరీతంగా పెరిగింది కానీ, దానికి తగిన ఉపాధి అవకాశాలు మృగ్యమయ్యాయి. ఈ అసమతుల్యత వల్ల యువత విదేశాలకు వలస వెళ్తోంది. ఇక ఇక్కడే ఉండిపోయిన వారు అటు చదువుకున్న చదువుకు తగ్గ పని దొరకక, ఇటు తమ పూర్వీకుల వృత్తి అయిన వ్యవసాయం చేయలేక 'త్రిశంకు స్వర్గం'లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇది వారిని పెడదోవ పట్టించడమే కాకుండా, ఆత్మహత్యల వంటి దారుణ నిర్ణయాలకు పురిగొల్పుతోంది.

ప్రభుత్వాలు మాత్రం సహజ వనరుల వినియోగం అందులో యువత భాగస్వామ్యం కల్పించడం మరిచి, విభజించు పాలించు అనే సూత్రాన్ని పాటిస్తూ వస్తున్నాయి. దేశ అభివృద్ధి గురించి సరైన దిశలో ఆలోచించకుండా, అన్ని వర్గాల యువతను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకుండా, ఉన్న వనరులను దళారుల ద్వారా దుర్వినియోగం చేస్తూ, ప్రజలను మాత్రం రిజర్వేషన్ల మూలంగానే యువతకు ఉద్యోగాలు రావట్లేదని భ్రమ కల్పిస్తూ, తమ రాజకీయ అవసరాల కోసం ఆ కులాలనే ఓటు బ్యాంకులుగా మార్చేశాయి. గత 80 సంవత్సరాల నుండి రిజర్వేషన్ల పేరిట చట్టసభల ద్వారా కేటాయించిన డబ్బులు చిత్తశుద్ధితో వారి అభివృద్ధి కొరకు ఖర్చు చేసి ఉన్నట్లయితే ఇప్పటికీ ఆ కులాల్లో పేదరికం ఇంకా ఎందుకు తాండవిస్తుందో ఆలోచించాలి.

### సంస్కరణల బాట: ప్రాథమిక స్థాయి నుంచే..

భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలంటే మన విద్యావిధానం 'సర్జరీ'కి సిద్ధపడాలి. కులమతాలకు, ఆర్థిక స్థితిగతులకు అతీతంగా పుట్టిన ప్రతి బిడ్డకు సమాన విద్యావకాశాలు కల్పించాలి.

### హెల్త్ అండ్ ఎడ్యుకేషన్:

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసి, ఆరు ఏళ్ల వరకు పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి. కుల మతాలకు అతీతంగా ఆవాస ప్రాంతాల నుండి ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వ రవాణా సౌకర్యాలతో తరలించి ప్రతి బిడ్డను తరలించి 5వ తరగతి వరకు నాణ్యమైన చదువుతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలి.

అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలు ఒకే ఆవరణలో ఉండే విధంగా సౌకర్యాలు కల్పించాలి. అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన శిక్షణ ఇప్పించాలి. పల్లె దవఖానా వైద్యులు, అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్లు ఆ కేంద్రాలకు సమన్వయకర్తలుగా వ్యవహరించాలి. మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, మండల విద్యాధికారి పర్యవేక్షణ అధికారులుగా వ్యవహరించి నిత్యము పిల్లల ఆరోగ్యం, వారి చదువు పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలి. ఈ విధంగా చేయడం వల్ల

పిల్లల్లో ఉండే అల్పబుద్ధి, దృష్టి లోపాలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి నయం చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన విద్యార్థే రేపటి సమర్థవంతమైన పౌరుడు.

రెసిడెన్షియల్ చదువు విధానమే రిజర్వేషన్ల పరిష్కారానికి మార్గం.

ప్రస్తుతం ఉన్న సెకండరీ విద్యాలయాలను రెసిడెన్షియల్ విధానంలోకి మార్చాలి. ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలలో చదివిన విద్యార్థులను ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించి వారికి సరియైన విద్య, ఆరోగ్య రక్షణ కల్పించాలి.

### 10వ తరగతి తర్వాత వృత్తి విద్యా విప్లవం:

పదో తరగతి తర్వాత విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడాలి. ఇంటర్మీడియట్ పేరుతో కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, దానిని 'పాలిటెక్నిక్' స్థాయి వృత్తి విద్యతో అనుసంధానించాలి.ప్రతి విద్యార్థి రెండేళ్ల పాటు తమకు ఇష్టమైన ఒక వృత్తిలో (సాంకేతిక, వైద్య, నిర్వహణ రంగాల్లో) ప్రాక్టికల్ శిక్షణ పొందాలి.ఈ శిక్షణ పొందిన వారు ఉన్నత చదువులకు వెళ్లవచ్చు లేదా నేరుగా స్వయం ఉపాధిని ప్రారంభించవచ్చు.బ్యాంకుల ద్వారా యువతకు వడ్డీ లేని రుణాలు ఇప్పించాలి. ఆ వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తే బ్యాంకులు సురక్షితంగా ఉంటాయి, యువతకు భరోసా లభిస్తుంది.గ్రామమే అభివృద్ధి కేంద్రం కావాలి. కేవలం ఐటీ రంగమే కాకుండా వ్యవసాయం, కుటీర పరిశ్రమలను కూడా ఆధునీకరించాలి. గ్రామాల నుంచే పరిశ్రమలు ప్రారంభమయ్యేలా మౌలిక వసతులు కల్పించాలి. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక యంత్రాలు అందించడంతో పాటు దళారీ వ్యవస్థ లేని మార్కెట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.సంక్షేమ పథకాలు కేవలం వయోవృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు మాత్రమే పరిమితం కావాలి. యువశక్తిని ఉచితాల వైపు మళ్లించడం వల్ల దేశం నిర్వీర్యమవుతుంది. ప్రజాధనాన్ని ఉచిత పథకాలకు కాకుండా, యువతను పారిశ్రామికవేత్తలుగా మార్చే ఉత్పాదక రంగాలకు వెచ్చించాలి. అప్పుడే మనం 'అభివృద్ధి చెందుతున్న దేశం' అనే ముద్రను చెరిపేసి, ప్రపంచ శక్తిగా ఎదగగలం.

పాలకులారా.. యువత గమ్యం తెలియక తచ్చాడుతోంది. వారి డిగ్రీ పట్టాలు లాకర్లలో మగ్గుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మార్పు రాకపోతే మనం ఒక దేశంగా విఫలమైనట్లే. మేధస్సు వృథా కాకముందే మేల్కొందాం! ఆ తర్వాతే రిజర్వేషన్ల గురించి ఆలోచిద్దాం.

దాని కొరకు మూడు మార్గాలను అన్వేషిద్దాం.

1) కులమతాలకు అతీతంగా ప్రతి బిడ్డను అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక పాఠశాలల్లో పాలిటెక్నిక్ కాలేజీల్లో విద్య నేర్పించి, ఆ తర్వాత ప్రొఫెషనల్, మేనేజ్మెంట్, అకాడమిక్ కోర్సులు, పీహెచ్డీలు కల్పించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి.

2) ఇప్పటికే చదువులు పూర్తిచేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న యువతను కుల మతాలకు అతీతంగా తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి, వారిలో దాగి ఉన్న ప్రతిభను బయటికి తీసి వారికి ప్రత్యేకమైన శిక్షణ ఇప్పించాలి.

2) ప్రతి మండలంలో పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలి. వాటికి ఒక డైరెక్టర్ స్థాయి ఉద్యోగిని పర్యవేక్షణాధికారిగా నియమించాలి. వాటిల్లో ఇంజనీరింగ్, హెల్త్, అగ్రికల్చర్, హార్టికల్చర్, పౌల్ట్రీ, వెటర్నరీ, మేనేజ్మెంట్, అకాడమిక్ ఇంటర్మీడియట్ స్థాయి ఫీల్డ్ ప్రాక్టికల్ శిక్షణ కోర్సులు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతము హైస్కూల్ విద్య పూర్తి చేసిన వారిని ఈ కేంద్రాల్లో చేర్పించి, ప్రాక్టికల్ ట్రైనింగ్ ద్వారా నేర్చుకున్న ఇంటర్మీడియట్ కోర్సు పత్రాలను వారికి అందించాలి. ఈ విధంగా శిక్షణ పొంది 18 ఏళ్లు నిండిన యువకులు, తమకిష్టమైన ప్రొఫెషనల్, జనరల్, మేనేజ్మెంట్ పై స్థాయి చదువులు నేర్చుకోవడానికి, వారి శిక్షణకు తగిన ఉద్యోగాలకు లేదా స్వయం ఉపాధి కొరకు అర్హులవుతారు.

ప్రతిభకు ఆధారంగా వారిని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ద్వారా ఉద్యోగాలు కల్పించాలి. ప్రభుత్వాలే గ్యారంటీలుగా వ్యవహరించి బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించి మిగిలిన వారిని స్వయం ఉపాధి వైపు మళ్లించాలి.

ఈ విధంగా ప్రభుత్వాలు కులమతాలకు అతీతంగా యువశక్తిని దేశ అభివృద్ధి కొరకు వాడుకున్నట్లయితే, 30 నుంచి 40 సంవత్సరాల తర్వాత ఈ రిజర్వేషన్ల గురించి ఆలోచించే అవసరం ఉండదు.

భారతదేశాన్ని కష్టాల్లో ఆదుకుందాం, మన సంపదను సమానంగా అనుభవిద్దాం.

# ఐటీడీఏ దుకాణాల అన్యాక్రాంతం పై విచారణ జరిపించాలి :కర్నే బాబురావు.

జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గ ప్రతినిధి, మార్చ్ 9.



మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని ఐటిడిఏ షాపింగ్ కాంప్లెక్స్ లో గిరిజనులకు కేటాయించిన వ్యాపార దుకాణాలను అన్యాక్రాంతం మవుతున్నాయని, దుకాణాలను గిరిజనుల నుండి దక్కించుకున్న కొందరు గిరిజనేతరులు వ్యాపారాలు సాగించడంతో పాటు, చిరు వ్యాపారులనుండి రోజువారీగా అక్రమ వసూళ్లు జరుగుతున్నాయని, అధికారులు వెంటనే తక్షణ చర్యలు తీసుకోవాలని సామాజిక సేవకులు కర్నే బాబురావు సోమవారం ఐ టి డి ఏ ఏ పీ ఓ డేవిడ్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురావు విలేకరులతో మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో గిరిజనుల స్వయం ఉపాధి అభివృద్ధి కోసం నిర్మించిన ఐటిడిఏ కాంప్లెక్స్ ప్రస్తుతం అసలు ఉద్దేశానికి విరుద్ధంగా ఉపయోగించబడుతోందని, కాంప్లెక్స్‌లోని దుకాణాల్లో ఒకటి రెండు మినహా మిగతావి గిరిజనేతరుల ఆధీనంలో ఉండటం వల్ల నిజమైన గిరిజనులకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. అంతేకాకుండా షాపుల ముందు తోపుడు బండ్లపై వ్యాపారం చేస్తున్న చిన్నచిన్న వ్యాపారుల వద్ద నుండి వారు నెలకు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. కొందరు గిరిజనులు తమకు కేటాయించిన దుకాణాలను గిరిజనేతరులకు అద్దెకిస్తూ నెలవారీగా కిరాయిలు పొందుతున్నారన్నారు. ఈ సమస్యపై మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్‌కు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. దీంతో అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఐ టి డి ఏ అధికారులు సమగ్రంగా పరిశీలించి తక్షణ విచారణ జరిపించి, అక్రమ వసూళ్లు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఐటిడిఏ కాంప్లెక్స్‌లోని దుకాణాలను నిజమైన గిరిజనులకు మాత్రమే కేటాయించి వారి హక్కులను పరిరక్షించాలని కర్నే బాబురావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేనిచో విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ మార్చి 9



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళా పోలీస్ సిబ్బంది సమక్షంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు.కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో మహిళా పోలీస్ సిబ్బంది.ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. పోలీస్ శాఖలో మహిళలు ధైర్యం, నిబద్ధతతో సేవలందిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మహిళా సిబ్బంది ఒకరికి ఒకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు భాస్కర్, నాగేశ్వరరావు,ఆర్.ఎస్.ఐ లు, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే శ్రీ గుర్కా జైపాల్ యాదవ్ గారి తల్లి చిత్రపటానికి

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 9



నివాళులు అర్పించినవారిలో మాజీ మంత్రివర్యులు శ్రీ చిత్తరంజన్ దాస్ గారు,సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, వెల్దండ బి ఆర్ఎస్ మాజీ ఎంపీపీ గారు శ్రీ పుట్టరామ్ రెడ్డి గారు, మాజీ ఎంపిటిసి గారు శ్రీ హనుమంతు బిఆర్ఎస్ నాయకులు తిరుమల్ రావు గండికోట రాజు పెద్దయ్య యాదవ్ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పటాన్ చెరువు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన వాటర్ వర్క్స్ అధికారులు

పటాన్ చెరువు

09 మార్చ్ (జన సముద్రం న్యూస్ )



నూతనంగా పటాన్ చెరువు వార్డు, జేపీ కాలనీ వార్డులకు గాను బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం పటాన్ చెరువు వాటర్ వర్క్స్ మేనేజర్ ప్రేమ్ కుమార్ పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వార్డుల్లో తాగునీటి సరఫరా నీటి సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. ప్రజలకు మెరుగైన తాగునీటి సేవలు అందేలా కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులను సూచించారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ జవాద్ అలీ, డీపీఓ అజర్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చాలలో ZPHS స్కూల్ లో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.





కల్వకుర్తి జనసముద్రం న్యూస్ మార్చ్ 9

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా వచ్చిన సర్పంచ్ తలసాని కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని, మొదటి ర్యాంకు పొందిన విద్యార్థులు ఎంతమంది అయినా సరే వారికి ప్రత్యేక బహుమతితో పాటు , వారి పై చదువులకు కృషి చేస్తానని , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు కూడా విద్యార్థుల పైన ప్రత్యేకత శ్రద్ధ వహించి విద్యార్థులు పక్కదారి పోకుండా అందరు విద్యార్థులును చదువు పైన , క్రీడల పైన శ్రద్ధ వహించే విధంగా ఉండాలని .. భవిష్యత్తులో పాఠశాలకు సంబంధించిన మౌలిక వసతులే గాని , విద్యార్థుల సమస్యలే గాని , సమస్య ఏదైనా నా వంతు కృషి చేస్తూ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తానని చెప్పేసి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది, అదేవిధంగా పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు మరియు ఇటీవల నిర్వహించిన క్రీడల్లో మొదటి, రెండవ స్థానంలో గెలుపొందిన విద్యార్థులకు ప్రైజులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వట్టేపు కిషోర్, సుమంత రాజశేఖర్, స్కూల్ హెచ్ఎంలు వెంకట్ చిరంజీవి , చంద్రశేఖర్, రవీందర్ , స్కూల్ ఛైర్మన్ రేణుక ,ఉపాధ్యాయులు , విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారులి

# రంగంపేట ఫర్టిలైజర్స్ దుకాణాన్ని తనిఖీ చేసిన కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి....





మెదక్/ కొల్చారం, మార్చి09( జనసముద్రం న్యూస్):-

జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ ఆదేశాల మేరకు కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస చారి, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి సోమవారం మండలంలోని రంగంపేటలోని అజయ్ కుమార్ ఫర్టిలైజర్స్, సాయిరాం ఫర్టిలైజర్ ఎరువుల దుకాణాలను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాలలో గత రెండు రోజుల క్రితం యూరియా బస్తా రూ.300 రూపాయలకు ఒకటి విక్రయించినట్లు కొల్చారం మండలం అప్పాజీపల్లి పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ కు రైతులు ఫిర్యాదు చేయడంతో చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ వ్యవసాయాధికారులు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల బస్తాల నిల్వలు తనిఖీచేయగా తక్కువ రావడంతో దుకాణాన్ని సీజ్ చేస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు. అలాగే యూరియా అధిక ధరకు విక్రయించినట్లు రైతులు సైతం అధికారులకు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ నుండి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎరువుల దుకాణాలు మూసి వేస్తున్నట్లు ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసాచారి తెలిపారు.

# విద్యుత్ కార్యాలయంలో వినియోగదారుల సదస్సు.

కరకగూడెం , జన సముద్రం న్యూస్ , మార్చ్ 9.



కరకగూడెం మండలంలోని విద్యుత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు నిర్వహించనున్నట్లు టీజీనపీడీసీల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి. వేణుగోపాల్ చారి తెలిపారు.ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్ మార్పు, వోల్టేజ్ హెచ్చు తగ్గులు, నూతన సర్వీస్ మంజూరు, సర్వీస్ రద్దు తదితర సమస్యలపై వినియోగదారులు వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చని తెలిపారు.ఫిర్యాదులను ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. మణుగూరు సబ్‌డివిజన్ పరిధిలోని కరకగూడెం, పినపాక, మణుగూరు, అశ్వాపురం మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# ఉస్తాద్‌కు ఊఎస్‌లో భారీ బుకింగ్స్
## గంటల్లోనే 50 వేల డాలర్లకు పైగా కలెక్షన్లు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా దర్శకుడు హరీష్ శంకర్ తెరకెక్కిస్తున్న మాస్ చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం ఇప్పటికే భారీ అంచనాలు సృష్టించింది. ఈ సినిమాలో హీరోయిన్లుగా శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. విడుదలకు ముందే ఈ సినిమా పలు రికార్డులను సృష్టించేలా దూసుకెళ్తోంది. ఇటీవల ఓవర్సీస్ మార్కెట్‌లో కూడా ఈ సినిమాకు మంచి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా అమెరికాలోని నార్త్ అమెరికా ప్రాంతంలో 'ఉస్తాద్ భగత్ సింగ్'కు మంచి స్పందన లభిస్తోంది. ఇప్పటికే అక్కడ ప్రీమియర్ షోల బుకింగ్స్ ప్రారంభం కాగా, కొన్ని గంటల్లోనే ఈ సినిమా 50 వేల డాలర్లకు పైగా గ్రాస్ వసూలు చేయడం విశేషం. ఇది కేవలం ప్రారంభం మాత్రమే అని సినీ వర్గాలు భావిస్తున్నాయి. పవన్ కళ్యాణ్‌కు విదేశాల్లో ఉన్న భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ దృష్ట్యా, రాబోయే రోజుల్లో బుకింగ్స్ మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా సినిమా కంటెంట్ బలంగా ఉంటే, నార్త్ అమెరికా మార్కెట్‌లో భారీ వసూళ్లు సాధించే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకులు దేవి శ్రీ ప్రసాద్, థమన్ సంగీతం అందిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ? హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమా పై అభిమానుల్లో ఇప్పటికే భారీ క్రేజ్ నెలకొంది. మాస్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. విడుదలకు ముందే ఓవర్సీస్‌లో మంచి బిజినెస్ సాధించడంతో, బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఎలాంటి రికార్డులు సృష్టిస్తుందో చూడాలని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఓజీ చిత్రం తర్వాత పవన్ కళ్యాణ్ నుండి వస్తున్న ఈ సినిమా ప్రభంజనాలు సృష్టించడం ఖాయం అని అంటున్నారు.

# సూపర్ మ్యాన్ తరహా స్టోరీతో అల్లు అర్జున్



అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ - మలయాళ దర్శకుడు బసిల్ జోసెఫ్ కలయికలో సినిమా ఎప్పట్నుంచో ప్రచారంలో ఉంది. సూపర్‌మ్యాన్ తరహా కథతో సినిమా తెరకెక్కే అవకాశం ఉన్నట్టు కూడా పరిశ్రమలో చర్చ సాగింది. అయితే అల్లు అర్జున్ వరుసగా తమిళ దర్శకుడు అట్లీ, లోకేశ్ కనగరాజ్‌లతో సినిమాలకు పచ్చజెండా ఊపడంతో, బసిల్ జోసెఫ్‌తో సినిమా గురించి చర్చకు బ్రేక్ పడింది. ఇటీవల జరిగిన అల్లు శిరీష్ పెళ్లి వేడుకకు బసిల్ జోసెఫ్ హాజరు కావడంతో మరోసారి ఆయన, అల్లు అర్జున్ కలయికలో సినిమా తెరపైకొచ్చింది. ఇద్దరూ కలిసి సినిమా చేయడం ఖాయమనే సంకేతాలు వచ్చినట్లైంది. బసిల్ జోసెఫ్ మలయాళంలో కథానాయకుడిగా నటిస్తూనే, దర్శకుడిగా పలు విజయాల్ని అందుకున్నారు.

# చిత్ర పరిశ్రమలో ట్రోల్స్ పెద్ద పదం

ఇప్పుడిప్పుడే అలవాటు పడుతున్నా విమర్శల నుంచి నేను చాలా నేర్చుకున్నానంటోంది హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్. 'మేడ్ ఇన్ కొరియా' సినిమాతో త్వరలోనే వీక్షకులందరికీ కొరియా సంస్కృతిని పరిచయం చేసే తమిళ అమ్మాయిగా ఓటీటీలో సందడి చేయనుంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె సామాజిక మాధ్యమాల్లో తనపై వస్తున్న ట్రోల్స్ గురించి స్పందించింది. 'సోషల్ మీడియాలో 'ట్రోల్స్' అనేది చాలా పెద్ద పదం. గతం గురించి ఆలోచించడం నాకు ఇష్టం లేదు. కానీ, ఇది చిత్రపరిశ్రమ. అనిశ్చితమైన పరిస్థితులు ఎదురవుతాయి. ఇక్కడ ఎవరికైనా ఏదైనా జరగొచ్చు. నేను దాని నుంచే చాలా నేర్చుకున్నాను. సహజంగానే ట్రోల్స్ బాధించినా ఎదగడానికి తోడ్పడతాయి. కొన్నిసార్లు మీరు పడిపోతేనే పైకి రావడానికి అలాంటివి సహాయపడతాయి. నేను ఇలాంటి ప్రతికూల పరిస్థితులను సానుకూలంగా మార్చుకుంటూ కెరీర్‌ని ముందుకు తీసుకెళ్లాలనుకుంను' అని చెప్పింది. గతంలో ప్రియాంక తనపై కొందరు ఉద్దేశపూర్వకంగానే ట్రోల్స్ చేస్తున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.



# చిన్న పిల్లలపై అత్యాచారాలు అరికట్టాల్సిందే
## సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో వరలక్ష్మి శరత్ కుమార్



తెలుగు, తమిళ సినీ పరిశ్రమల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా మంచి గుర్తింపు పొందిన వరలక్ష్మి శరత్ కుమార్ తాజాగా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహించిన సరస్వతి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో చిన్నారులపై జరిగే అత్యాచారాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజానికి పెద్ద ప్రమాదంగా మారుతున్నాయని ఆమె అన్నారు. అలాంటి నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'చిన్న పిల్లలను హరాస్ చేసే వాళ్లను, అత్యాచారం చేసే వాళ్లను అసలు వదిలిపెట్టకూడదు. వాళ్లకు సాధారణంగా మరణశిక్ష ఇవ్వడం సరిపోదు. అలాంటి వాళ్లకు మరింత కఠినమైన శిక్షలు ఉండాలి, కట్ చేసి పడేయాలి' అని వరలక్ష్మి పేర్కొన్నారు. నేను ఎప్పుడైనా ముఖ్యమంత్రి అయితే రేప్ లాంటి నేరాలకు పాల్పడే అబ్బాయిలకు కఠినమైన శిక్ష విధించేలా ప్రత్యేక చట్టం తీసుకువస్తాను. అప్పుడు అలాంటి నేరాలు చేయడానికి కూడా వాళ్లు భయపడతారు. సమాజంలో ఆ భయం రావాలి అని ఆమె అన్నారు. అదే సమయంలో పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు కూడా జాగ్రత్తగా ఉండాలని వరలక్ష్మి సూచించారు. చిన్నారులకు చిన్నప్పటి నుంచే 'గుడ్ టచ్', 'బ్యాడ్ టచ్' గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పిల్లలకు ధైర్యం ఇవ్వడం, ఏదైనా తప్పు జరిగితే చెప్పేలా వారికి నమ్మకం కల్పించడం ఎంతో ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక వరలక్ష్మి శరత్‌కుమార్ నటించిన సరస్వతి సినిమా చిన్నారులపై జరుగుతున్న లైంగిక దాడుల నేపథ్యంలో రూపొందిన సామాజిక అంశాలతో కూడిన చిత్రంగా తెరకెక్కింది. ఈ సినిమాతో ఆమె దర్శకురాలిగా కూడా కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# నన్ను ఉత్తేజపరిచేది ఆ స్వేచ్ఛే!: కల్యాణి ప్రియదర్శన్

'లోకా చాప్టర్ 1: చంద్ర'... తొలి నాయికా ప్రాధాన్య చిత్రంతో బాక్సాఫీస్ మంచి వసూళ్లు సాధించి రికార్డు సృష్టించింది హీరోయిన్ కల్యాణి ప్రియదర్శన్. ఫీమేల్ సూపర్ హీరో నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాకి త్వరలో రూపొందనున్న సీక్వెల్‌లో కూడా నటించనున్నట్లు ఇటీవలే స్పష్టం చేసిందీ తార. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది. "చిత్రసీమలో ఆటుపోట్లను చూస్తుంటాము. పరిస్థితులు అనుకూలించనప్పుడు అవి ఒక వ్యక్తిని ఎంతలా నాశనం చేస్తాయో కూడా మనకి తెలుసు. అయినా సరే, సినిమా పట్ల నాకున్న ప్రేమ వల్లే చిత్రపరిశ్రమనే ఎంచుకున్నాను. నేను నా వ్యక్తిగత విషయాలను ప్రైవేట్‌గానే ఉంచాలనుకుంటా. తెరపై నటిగా కనిపిస్తున్నప్పటికీ ఇప్పటికీ నాకు స్టేజ్ ఫియర్ చాలానే ఉంది. అలానే ఇండస్ట్రీలో నన్ను ఉత్తేజపరిచేది ప్రేక్షకాదరణ ఒకటే కాదు.. స్వేచ్ఛ. నేను కోరుకునే కథలను ఎంచుకునే స్వేచ్ఛ నాకు లభించడం. చాలామంది నిర్మాతలు కథలకంటే స్టార్లకు మద్దతు ఇవ్వడాన్ని ఎక్కువగా ఇష్టపడుతున్నారని అనిపిస్తుంది. వారికి నేను కూడా అలానే మద్దతునిస్తూ.. నా కథల ఎంపికలో స్వేచ్ఛ పొందుతాన"ని చెప్పుకొచ్చింది. కల్యాణి ప్రస్తుతం కార్తి హీరోగా తెరకెక్కుతున్న 'మార్షల్'తో పాటు ఇంకా పేరు ఖరారు చేయని ఓ తమిళ చిత్రంలో నటిస్తుంది.



# త్రిషకు క్షమాపణలు చెప్పిన దర్శకుడు



ఇటీవల చెన్నైలో జరిగిన ఓ ఈవెంట్‌లో త్రిషను ఉద్దేశించి నటుడు, దర్శకుడు పార్తిబన్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై త్రిష కూడా పరోక్షంగా స్పందించడంతో ఆయన మరో పోస్ట్ పెట్టారు. "ఈ విషయంలో జరిగినదంతా తప్పుగా భావించారు. ఇప్పుడు నాకు పశ్చాత్తాపపడటం తప్ప మరో మార్గం లేదు" అని తన పోస్ట్‌లో రాశారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడినట్లు అయింది.
అసలేం జరిగిందంటే.. గత కొన్ని రోజులుగా త్రిష ప్రేమకు సంబంధించిన రూమర్స్ వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్‌తో కలిసి ఓ వివాహ వేడుకకు హాజరుకావడం ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. ఓ ఈవెంట్‌లో త్రిష గురించి పార్తిబన్ మాట్లాడుతూ.. "ఆమె కొన్ని రోజులు ఇంట్లోనే ఉండటం మంచిది. ఎందుకంటే ఆమె బయటకు వస్తే ఎక్కడ లేని సమస్యలు వస్తున్నాయి" అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై త్రిష పరోక్షంగా స్పందించారు. "చేతిలో మైక్ ఉంది కదా అని మాట్లాడితే కామెడీ అవ్వదు. అది కేవలం మూర్ఖత్వమే" అని పోస్ట్ పెట్టారు.

# సల్మాన్‌కు జోడీగా నయనతార



దక్షిణాదిన అగ్రస్థానంలో ఉన్న కథానాయిక ఎవరంటే.. 'నయనతార' అని టక్కున చెప్పేస్తారు. పారితోషికం పరంగా కూడా నయనే నంబర్ వన్. ప్రస్తుతం ఆ భాష, ఈ భాష అని లేకుండా, అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తూ సత్తా చాటుతున్నది నయనతార. మెగాస్టార్‌తో ఆమె రీసెంట్ హిట్ 'మన శంకర వరప్రసాద్‌గారు' టాలీవుడ్ రీజనల్ సినిమాల్లో నంబర్‌వన్ హిట్‌గా నిలిచింది. ప్రస్తుతం బాలకృష్ణ 'ఎన్‌బికె 111'లో కథానాయికగా నటిస్తున్నది నయనతార. ఇక తమిళంలో అయితే.. ఆమె చేతిలో చాలా సినిమాలున్నాయి. ఇదిలావుంటే.. రీసెంట్‌గా ఓ బాలీవుడ్ సినిమాకు నయన్ సైన్ చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్‌ఖాన్ హీరోగా రూపొందనున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రానికి టాలీవుడ్ డైరెక్టర్ పైడిపల్లి వంశీ దర్శకుడు. దిల్‌రాజు నిర్మిస్తారట. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది. ఇక నయన్ నటించిన తమిళ చిత్రం 'ముక్తీ అమ్మన్' సమ్మర్‌లో విడుదలూనుంది.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం,మార్చి,10,2026

# కృపా మందిరం ప్రారంభోత్సవం లో పాల్గొన్న రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శినిఅంకేం సురేష్.




**జి కొండూరు,మార్చి: 9 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి:( జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రము లోని మూడు పంపుల సెంటర్ ప్రాంతంలో నూతనంగా నిర్మించిన కృపా మందిరాన్ని సంఘ పెద్దలతో కలిసి రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని ప్రారంభించారు, అనంతరం మాట్లాడుతూ లోక రక్షకుడు అయిన ప్రభువు ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, కృపా మందిరాన్ని ప్రారంభించు కోవడం ఆనందదాయకంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ , యూనిట్ కన్వీనర్ బెజవాడ గణపతి , సంఘ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెల శ్రీకృష్ణ (బోడవాడ వాసుకు ఘన నివాళులు అర్పించిన ముప్పిడి నాగేశ్వరరెడ్డి

**రెడ్డిగూడెం,మార్చి 9 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి,( జి అశోక్)**



నందిగామ ప్రాంతంలో అందరి మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించిన మల్లెల శ్రీకృష్ణ (బోడవాడ వాసు) మరణం విషాదాన్ని మిగిల్చింది. ఆయన శర్మని కార్యక్రమంలో ప్రజాసేవకుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా నాగేశ్వరరెడ్డి శ్రీకృష్ణ సేవలను స్మరించుకుంటూ, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు నందిగామమైలవరం ప్రాంత ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ప్రత్యేకమని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మిత్రులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మల్లెల శ్రీకృష్ణ నివాళులు అర్పించారు.

# ఎం సి పి ఐ యు పల్నాడు జిల్లా కార్యదర్శిగా మాచవరపు నాగేశ్వరరావు నియామకం




**జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, మార్చి 9;**
ఎం సి పి ఐ యు పల్నాడు జిల్లా కార్యదర్శిగా మాచవరపు నాగేశ్వరరావు నియమితులయ్యారు.
ఈ మేరకు ఈనెల 8న నరసరావుపేట లో జరిగిన ఆ పార్టీ ప్లీనరీ సమావేశాల్లో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్కే ఖాదర్ భాషా చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.
**ఈ సందర్భంగా మా చివరపు నాగేశ్వరరావు మాట్లాడుతూ..** తనపై నమ్మకంతో తనకు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పడం సంతోషకరమన్నారు. తాను అహర్నిశలు కృషిచేసి పల్నాడు ప్రాంతంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన పదవికి జిల్లా సహాయ కార్యదర్శిగా తోమాటి మణికంఠ కు సహకరించిన ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించిన రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కమిటీ సభ్యులైన నాగేశ్వరరావును కేశం శెట్టి గాలయ్య,వడ్డం గుంట చంద్రకళ, మాచర్ల చినరామయ్య, ఎలకపాటి ఆనందరావు, తోడిచెర్ల అమృత రావు, చింతపల్లి రాజు, తోమాటి శివయ్య, రెడ్ బాష ఘనంగా అభినందించారు.

# వివేకానంద మిషన్ ట్రస్ట్ వారిచే జూమ్ తరగతులు.

**కుందుర్పి , మార్చి, 9,జనసముద్రం న్యూస్ ;**




వివేకానంద మిషన్ ట్రస్ట్ వారు ఆధ్వర్యంలో విద్యార్థులు కు జూమ్ కాల్ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని ఒక ప్రకటనలో ఆదివారం బసాపురం వాసి, అర్,జి, శాంతకుమారి పేర్కొన్నారు. కల్పాగృహం విద్యాలక్ష్మి గవర్నమెంట్ స్కూల్స్ యొక్క చమక్కుమన్న విద్యార్థులు కోసం మే 1నుంచి నుండి వీక్లీ 3 డేస్ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసెస్ ప్రారంభం అని ప్రకటించారు.
**మరిన్ని క్లాస్ వివరాలు:ఇలా.** జూమ్ యాప్ ద్వారా ఫోన్ లో క్లాస్ జరుగుతుందని పేర్కొన్నారు.
జూమ్ యాప్ దిగుమతి చేసుకొని, వాట్స్ ఆప్ గ్రూప్ లో పంపబడిన లింక్ ద్వారా క్లాస్ లో జాయిన్ అవ్వండని విద్యార్థులును కోరారు. మొదటి స్పోకెన్ ఇంగ్లీష్ క్లాస్ ఉచితంని తెలిపారు.
క్లాస్ ఇంగ్లీష్ భాషలో ఉంటుందని ఇది పూర్తిగా ఉచితంని వివరించారు.
కాంటాక్ట్ వివరాలు: కోసం ఆర్,జి, శాంతి కుమారి చరవాణి నంబరు 9030056559ను సంప్రదించాలని కోరారు.
వివేకానంద మిషన్ ట్రస్ట్ వారు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ఈ అవకాశాన్ని కల్పించారు.
విద్యార్థులు ఈ క్లాస్ లో జాయిన్ అవ్వడానికి మరియు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్చుకోవడానికి ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చుని సూచించారు.

# టీమ్ ఇండియాకు హృదయపూర్వక అభినందనలు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, మార్చి 9:**
ఆదివారం జరిగిన టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన టీమ్ ఇండియాకు హృదయపూర్వక అభినందనలు.తెలుపుతున్నట్లు ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సాలాబాద్ బుజ్జి అన్నారు
మన దేశానికి గర్వకారణంగా నిలిచిన భారత క్రికెట్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధిస్తూ దేశానికి మరింత కీర్తి తేవాలని కోరుకున్నట్లు తెలిపారు
ఈ గర్వకారణమైన విజయాన్ని ఆనందంగా జరుపుకుంటున్న భారతీయులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు

# భీమడోలు సర్కిల్ సీఐగా పీ కృష్ణ బాధ్యతల స్వీకరణ



**ఉంగుటూరు జనసముద్రం న్యూస్ ప్రతినిధి మార్చి 9:**
ఏలూరు జిల్లా భీమడోలు సర్కిల్ కార్యాలయంలో సోమవారం నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పీ.కృష్ణ బాధ్యతలు స్వీకరించారు.
ఇప్పటి వరకు భీమడోలు సీఐగా పనిచేసిన యూజే విల్సన్ ఏలూరు ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ కృష్ణకు భీమడోలు, ద్వారకాతిరుమల ఎస్ఐలు మదీనాబాషా, సుధీర్‌లు శుభాకాంక్షలు తెలియజేసి స్వాగతం పలికారు. గతంలో ఏలూరు జిల్లాలోని కైకలూరు టౌన్ సీఐగా సీఐ కృష్ణ పనిచేసారు

# లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏ ఏ డబ్ల్యూ ఎస్ గ్లోబల్ సర్టిఫికేషన్' శిక్షణ ప్రారంభం.




**మైలవరం, మార్చి 09: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**
స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల( ఎల్ బి ఆర్ సి ఈ)లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐ టీ ) మరియువిభాగాల సంయుక్త ఆధ్వర్యంలో, సంస్థ సౌజన్యంతో ఆరు రోజుల పాటు సాగే హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మార్చి 14 వరకు కొనసాగే ఈ శిక్షణలో విద్యార్థులు క్లౌడ్ కంప్యూటింగ్ మరియు సంబంధిత టెక్నాలజీలపై లోతైన అవగాహన పెంపొందించుకోనున్నారు.
గ్లోబల్ సర్టిఫికేషన్లతోనే మెరుగైన ఉపాధి: కార్పొరేట్ ట్రైనర్ రాజేష్ ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా పాల్గొన్న కార్పొరేట్ ట్రైనర్ రాజేష్ మాట్లాడుతూ, ప్రస్తుత అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ మార్కెట్‌లో గ్లోబల్ సర్టిఫికేషన్లు దిక్సూచి వంటివని పేర్కొన్నారు.
క్లౌడ్ కంప్యూటింగ్ నైపుణ్యాలు కలిగిన వారికి ప్రపంచవ్యాప్తంగా భారీ డిమాండ్ ఉందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు.
లిగ్లోబల్ సర్టిఫికేషన్ల ప్రాముఖ్యత మరియు క్లౌడ్ కంప్యూటింగ్ - భవిష్యత్తు సాంకేతికత: ప్రిన్సిపాల్ వివరణఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కె. అప్పారావు మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన సర్టిఫికేషన్లు విద్యార్థుల కెరీర్‌కు ఎలా ఊతాన్నిస్తాయో వివరించారు:
ప్రపంచవ్యాప్త గుర్తింపు: "అకడమిక్ డిగ్రీతో పాటువంటి గ్లోబల్ సర్టిఫికేషన్లు ఉండటం వల్ల, విద్యార్థులకు కేవలం భారతదేశంలోనే కాకుండా అమెరికా, యూరప్ వంటి దేశాల్లోని టాప్ ఎం.ఎన్.సి ఎంఎన్ సీ) కంపెనీలలో సులభంగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి."
నైపుణ్యాల ధృవీకరణ: "ఒక విద్యార్థికి సబ్జెక్టుపై ఎంత పట్టు ఉందో గ్లోబల్ సర్టిఫికేషన్ ఒక ప్రామాణికసాక్ష్యంగానిలుస్తుంది.ఇది ఇంటర్వ్యూలలో ఇతరఅభ్యర్థులకంటేమిమ్మల్నిముందంజలోఉంచుతు ంది."క్లౌడ్ కంప్యూటింగ్ భవిష్యత్తు గురించి ఆయన మాట్లాడుతూ, "ప్రస్తుతం ప్రపంచంలోని డేటా అంతా క్లౌడ్ వైపు మళ్లుతోంది. రాబోయే ఐదేళ్లలో ప్రతి పరిశ్రమ (బ్యాంకింగ్, హెల్త్‌కేర్, ఈ-కామర్స్) క్లౌడ్ ప్లాట్‌ఫామ్స్‌పైనే ఆధారపడుతుంది. కాబట్టి క్లౌడ్ ఆర్కిటెక్ట్స్ మరియు డెవలపర్లకు భవిష్యత్తులో తిరుగులేని డిమాండ్ ఉంటుంది" అని పేర్కొన్నారు.
విద్యార్థులు కేవలం థియరీకి పరిమితం కాకుండా, ఈ 6 రోజుల శిక్షణలో 'హ్యాండ్స్-ఆన్' అనుభవాన్ని గడించాలని సూచించారు.
**పాల్గొన్న ప్రముఖులు**
ఈ కార్యక్రమంలో ఐటీ విభాగాధిపతి (హ్ ఓ డి) డా. పి. రత్న కిషోర్, సి ఎస్ ఈ విభాగాధిపతి డా. ఎస్. జయప్రద, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్లు డా. సాతులూరి నాగాంజనేయులు, ఎం. విజయ్ కుమార్, ఎం. రాజేష్ రెడ్డి, ఎం. పృథ్వీ రాజ్, ఐటీ విభాగపు అధ్యాపక బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# వికసిత్ భారత్ -జి-రాం-జీ పథకంపై "125 రోజుల ఉపాధి హామీ" గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

## ఏప్రిల్ 2026 నుండి 125 రోజుల పని దినాల కల్పన



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, మార్చి 9:**
వికసిత్ భారత్ జి రామ్ జి పతకంపై 125 రోజుల ఉపాధి హామీ గోడపత్రికను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం ఉదయం పి జి ఆర్ ఎస్ హాల్లో ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్భారత్ జి రామ్ జి పథక అమలు తో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయాన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2026 ఏప్రిల్ 01 నుంచి విబిజి రామ్ జి అమలు చేస్తుందన్నారు. ప్రస్తుతం జరుతున్న ఉపాధి పనులను ఇంకా పారదర్శకంగా నిర్వహించడం తో పాటు ఉపాధి వేతనదారులకు 125 రోజులు పని కల్పించడం జరుతుందని, రైతుల కు వ్యవసాయ పనుల సమయం లో కూలీల కొరత లేకుండా ఉండేందుకు గాను 60 రోజులు ఉపాధి విరామం ప్రకటించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సుస్థిర అభివృద్ధి కి అవసరం అయిన రోడ్లు, కాల్వలు పనులను, రైతులకు ఉపయోగపడే భూమి అభివృద్ధి పనులు, పండ్ల తోటల పనులు ఈ కార్యక్రమం ద్వారా అమలు జరుగుతాయని తెలిపారు.
ఈ పథకానికి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని అందుకు గాను మార్చి నెల అఖరు వరకు గ్రామాలలో ప్రచార కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక విజయనగర న్యాయ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం.






**జనసముద్రం న్యూస్ అనంతపురం అర్బన్ మార్చి 9**
మహిళా దినోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న, **ఎం శ్రీ లత (ప్రెసిడెంట్ జిల్లా కన్స్యూమర్ కమిషన్ అనంతపురం)మాట్లాడుతూ**
1 "మహిళల శక్తి సమాజ అభివృద్ధికి మూలం"
2 "మహిళా శక్తి: సమానత్వం వైపు ఒక అడుగు"
3"మహిళల గౌరవం సమాజ ప్రగతికి పునాది"
4"మహిళల సాధనలు: నూతన సమాజానికి మార్గదర్శకం"
5"మహిళల ధైర్యం ప్రపంచానికి ప్రేరణ" అని కొని ఆడారు
కళాశాల చైర్మన్ ఏ రామి రెడ్డి గారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మార్చి 8న మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు మహిళల హక్కులు, గౌరవం మరియు సమానత్వాన్ని గుర్తు చేసుకునే ముఖ్యమైన రోజు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైనది.
తల్లి గా, గురువుగా, నాయకురాలిగా మహిళలు అనేక బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఒక కుటుంబాన్ని ప్రేమతో, సహనంతో ముందుకు నడిపించే శక్తి మహిళలలో ఉంటుంది. అలాగే విద్య, వైద్యం, న్యాయం, శాస్త్ర విజ్ఞానం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తున్నారు.
పూర్వంమహిళలుఅనేక వివక్షలను ఎదుర్కొన్నప్పటికీ నేటి కాలంలో వారు తమ ధైర్యం, కృషితో సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పిస్తే సమాజం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుంది.
కాబట్టి ప్రతి ఒక్కరూ మహిళల గౌరవాన్ని కాపాడుతూ, వారికి సమాన హక్కులు కల్పించే సమాజాన్ని నిర్మించాలి. మహిళా దినోత్సవం మనకు మహిళల విలువను గుర్తు చేసే ఒక ప్రత్యేక సందర్భంగా నిలుస్తుందని చెప్పారు
**మహిళల గౌరవం సమాజ ప్రగతికి నిజమైన పునాది.**
బోధనా సిబ్బంది అయినటువంటి జ్యోతిర్మయి రెడ్డి గారు మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా కీలకమైన శక్తిగా నిలుస్తున్నారనీ. తల్లి గా పిల్లలకు విలువలను నేర్పే గురువు కూడా మహిళేనని. కుటుంబాన్ని ప్రేమతో, సహనంతో ముందుకు నడిపించే శక్తి కూడా మహిళలలోనే ఉంటుందని. అదే విధంగా విద్య, న్యాయం, వైద్యం, రాజకీయాలు,శాస్త్రవిజ్ఞానం వంటి అనేక రంగాలలో మహిళలుగొప్పవిజయాలు సాధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు

# వృద్ధులకు వితంతువులకు చీరలు పంపిణీ తంగేళ్లగూడెం గ్రామంలో చీరలు పంపిణీ చేస్తున్న దృశ్యం



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 09,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, గిరిజన గ్రామాలలోని వృద్ధులకు వితంతువులకు ప్రతి సంవత్సరం జీసస్ క్రిస్ట్ ఆఫ్ నజరేతు మినిస్ట్రీస్ ద్వారాచేస్తున్నసేవాకార్యక్రమాలు అభినందనీయమని సర్పంచ్ సున్నం శాంతకుమారి పేర్కొన్నారు.
సోమవారం దిప్పకాయలపాడు పంచాయతీ గిరిజన గ్రామమైన తంగేళ్ల గూడెం గ్రామంలో హైదరాబాద్ కి చెందిన మినిస్ట్రీస్ ఫౌండర్ శ్యామ్ కిషోర్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని 60మంది వృద్ధులకు, వితంతువులకు చీరలు పంపిణీ నిర్వహించారు. గిరిజన సంఘం నాయకులు పూనెం కన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమ పంచాయితీ పరిధిలోని గిరిజన గ్రామాలు వెనుకబడి ఉన్నాయని వాటిని గుర్తించి అభివృద్ధి చేయడంలో నజరేతు మినిస్ట్రీస్ ని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛంద సంస్థలు మరిన్ని ముందుకు రావాలని కోరారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో కరోనా విపత్తులో అనాథలైన విద్యార్థులకు సంస్థ ద్వారా చేయూత నందిస్తూ వారి విద్యాభివృద్ధికి పాస్టర్ శ్యామ్ కిషోర్ దోహదపడుతున్నారు అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామంలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో స్వీట్స్ పంపిణీ చేశారు. గిరిజన నాయకులు, గిరిజన ప్రముఖులు బన్నే ముక్కయ్య, మడి రాముడు, తెల్లం రాంబాబు, పూనెం వెంకట లక్ష్మీ, మడి కాంత, సున్నం వెంకటేశ్వర రావు, కురసం మురళి, సరియం బసవయ్య, యాతం కృష్ణ పరమాత్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాలికలకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం



**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 9/ జనసముద్రం న్యూస్ :**
తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు నేడు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్ పి వి నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఏవీకే చైతన్య సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 నుండి 15 ఏళ్ల లోపు బాలికలకు తల్లిదండ్రుల సమక్షంలో, వారి సమ్మతితోనే టీకా వేయబడుతుందని, బాలిక ఆధార్ కార్డు, ఆధార్ లింక్ అయిన మొబైల్ ఫోన్ తీసుకుని వచ్చిన యెడల సమ్మతి పత్రం మొబైల్ కి అందుతుందని, లబ్ధిదారులు ముందుగా తమ పరిధిలోని ఏఎన్ఎం వద్ద పేరు నమోదు చేసుకోవాలని అన్నారు.
ఈ వ్యాక్సిన్ ఒక్క డోస్ తీసుకుంటే సరిపోతుందని పిహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ఏవీకే చైతన్య తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా, టీకా కోసం వచ్చే వారు మధ్యాహ్నం లోపే ఆరోగ్య కేంద్రానికి చేరుకోవాలని ఆయన కోరారు.


## రెండు వర్గాలు యువకులు భీకరంగా కొట్టుకున్నారు





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 09 మార్చి :-**
అన్నమయ్య జిల్లా మదనపల్లి రామారావు కాలనీలో రెండు వర్గాల యువకులు కర్రలు రాళ్లతో భీకరంగా కొట్టుకున్నారు. రత్తాలు ఓడుతున్న ఒకరిపై మరొకరు రాళ్లు కర్రలతో అందరూ చూస్తుండగా కొట్టుకోవడంతో స్థానికంగా తీవ్ర ఉధృత వాతావరణం నెలకొంది. పట్ట పగలే నడిరోడ్డుపై కర్రలు, రాళ్లతో కొట్టు కోవడం స్థానికులను బయకంపితులను చేసింది. సమాచారం అందుకున్న రెండవ పట్టణ పోలీసులు ఘటన స్థలానికి వచ్చి గొడవను సద్దుమణిపే ప్రయత్నం చేశారు.

## మదనపల్లిలో అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం యువకుడు మృతి



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 09 మార్చి :**
అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లి మండలంలో ఆదివారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగి మృత్యువాత పడ్డాడు. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడగా వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.
ఘటనపై తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వేటగాళ్ల ఉచ్చు లో చిక్కి గజరాజులు మృతి




**జనసముద్రం న్యూస్, మదనపల్లి/పీలేరు , 09 మార్చి :**
పీలేరు సమీపంలోని యర్రావారి పాలెం మండలం, నెరబైలు అడవికి సమీపాపన ఉన్న సాయిబులపల్లె పొలాలకు వేటగాళ్లు తీసిన ఉచ్చులో పడి రెండు ఏనుగులు మృత్యువాత పడ్డాయి. సోమవారం ఉదయం వెలుగు చూసిన ఘటనపై స్థానికుల తెలిపిన వివరాలు.. నెరబైలు అడవికి సమీపంలోని సాయిబులపల్లి వద్ద వేట గాళ్ళు తీసిన కరెంటు ఉచ్చులో పడి పొలాల్లోకి మేతకు వచ్చిన రెండు గజ రాజులు అక్కడ కరెంటు ఉచ్చులో పడి మృతి చెందినట్లు తెలిపారు. ఎవరైనా వేటగాళ్లు కరెంటు తీయడం వల్లనే ఈ ఘటన జరిగి ఉంటుందని అటవీ శాఖ అధికారులు అనుమానిస్తున్నారు.

## ఆర్యవైశ్య పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న బయన శీను

**మైలవరం మార్చ్ 9: జనసముద్రం న్యూస్ ప్రతినిధి : (జి అశోక్)**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పలుమూరు ఆర్యవైశ్య ప్రముఖులు సౌజన్యంతో ఆర్యవైశ్య పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బయన శ్రీనివాస్ రావు కార్యదర్శి కాజా మహేష్. చలవాది మధు నాగరాజు శివ కన్నయ్య రాము కృష్ణమూర్తి అప్పారావు తదితులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



## అమ్మాయిలకి హెచ్పీవీ వ్యాక్సిన్ ఆరోగ్యప్రదాయని

### కొయ్యలగూడెం పీహెచ్సీలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యాధికారులు.



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 09,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం , ఎదుగుతున్న బాలికలకు, కౌమార దశ అమ్మాయిలకు హెచ్పీవీ వ్యాక్సిన్ ఆరోగ్య ప్రదాయిని వంటిదని డాక్టర్ పి ఉమా శంకర్ పేర్కొన్నారు. సోమవారం పీహెచ్సీ లో బాలికలకు, హై స్కూల్ మరియు కళాశాల విద్యను అభ్యసిస్తున్న అమ్మాయిలకు హెచ్పీవీ వ్యాక్సిన్ లను సిబ్బందితో కలిసి వేశారు. హెచ్పీవీ వ్యాక్సిన్ గురించి అమ్మాయిల తల్లిదండ్రులకు అవగాహన కల్పించే బాధ్యత ఫీల్డ్ స్టాఫ్ పై ఉందని అన్నారు. ఈ సందర్భంగా హెచ్పీవీ వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. సిహెచ్ఓ కే గంగాదేవి, పీహెచ్ యెన్ లు సుభద్ర కుమారి, జి బుజ్జి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మద్దిపాటి



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 9 ద్వారకాతిరుమల.**
ద్వారక తిరుమల ఆంధ్రజ్యోతి ప్రతినిధి పెద్దింటి రాంబాబు కుమారుడు వివాహ రిసెప్షన్ కు సోమవారం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిమటి వెంకరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ ,ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , సొసైటీ చైర్మన్లు పోలిన శ్రీనివాసరావు , రేగంటి రాంబాబు , అక్కిశెట్టి సుధాకర్ ,మాజీ జడ్పీటీసీ దేవరపల్లి వీరస్వామి చౌదరి ,పాకలపాటి గాంధీ , అద్దంకి శేఖర్ ,మాజీ ఎంపీపీ, రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య ,గోపాలపురం నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నజి ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు గురజాల చంద్రరావు, తుంపాటి సత్యనారాయణ, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ ,మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు మహంకాళి గంగాధర్ , మండల యువ నాయకులు మొగతడకల ఓం ప్రకాష్ , ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాకనాటి శేషుబాబు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు,మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పన్నుల వసూళ్ల పరిశీలన.

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. మార్చి.09.**
స్థానిక గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను వసూళ్లను గుడివాడ డివిజనల్ పంచాయతీ అధికారిణి జి.సంపత్ కుమారి పరిశీలించారు. గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ కౌంటరులో ఇంటి పన్ను వసూళ్లపై గ్రామ కార్యదర్శి ఏ జె ఎల్ నరసింహారావును అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని అంగలూరు, కౌతవరం గ్రామాల్లో ఇంటి పన్ను వసూళ్లను ఎంపీడీవో ఎండి ఇమ్రాన్ పరిశీలించారు ఆయన వెంట గ్రామ కార్యదర్శి బలగం వెంకటరమణ, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## .టీ20 వరల్డ్ కప్‌లో భారత్ చారిత్రాత్మక విజయం

### టీమిండియాకు అభినందనలు తెలిపిన శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 09,**
స్వదేశంలో జరిగిన టీ20 ప్రపంచ కప్ ఫైనల్లో భారత్ జట్టు చారిత్రాత్మక విజయం సాధించడం పట్ల శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి హర్షం వ్యక్తం చేశారు, గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో న్యూజిలాండ్‌పై భారత్ సమష్టిగా అద్భుత ప్రదర్శన చేసి విజయం సాధించడం చిరస్మరణీయమని ఆమె అన్నారు,
ముచ్చటగా మూడోసారి టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్‌గా అవతరించిన టీమిండియాకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు, వరుసగా రెండుసార్లు టీ20 వరల్డ్ కప్ సాధించడం ప్రపంచ క్రికెట్‌లోభారత్‌తిరుగులేనిఆధిపత్యానికి నిదర్శనమని పేర్కొన్నారు, కీలక సమయాల్లో అద్భుతంగా రాణించి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించిన సంజు శాంసన్, జస్ప్రీత్ బుమ్రాలకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అలాగే ప్రపంచ కప్ గెలుచుకున్న జట్టులో తెలుగు యువ క్రికెటర్ తిలక్ వర్మ సభ్యుడిగా ఉండడం తెలుగు ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు,
ఈ విజయాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.



## ఆలయ నిర్మాణానికి 1 లక్ష 22వేలు విరాళం

### కొయ్యలగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి విరాళం సమర్పిస్తున్న మార్వాడి ప్రముఖులు.



**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, మార్చి 09,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం ,కొయ్యలగూడెం-తాడేపల్లిగూడెం రోడ్డు లో నూతనంగా పునర్నిర్మిస్తున్న సుబ్రమణ్య స్వామి ఆలయానికి 1లక్షా 22వేల రూపాయలు దాతలు భూరి విరాళాలు సమర్పించినట్లు ట్రెజరర్ ఐలూరి విశ్వనాధ శర్మ తెలిపారు. శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా మార్వాడీలు అసోసియేషన్ తరపున శ్రీరాజస్థానీ మార్వాడీ విష్ణు సమాజ్ వారు 61,000వేల రూపాయలు కమిటీ సభ్యులు అందజేశారన్నారు.
మిగిలిన 61 వేల రూపాయలవిరాళాలను భక్తుల అందజేశారన్నారు.
అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయం వెనుక ఉన్న శ్రీ విధమ్మఅమ్మవారి ఆలయ నిర్మాణానికి ఇప్పటి వరకుదాతలులక్షన్నర రూపాయలు విరాళంగా అందజేసినట్లు రజక సంఘ నాయకులు కడకట్ల రాంబాబు తెలిపారు.

## పనితీరులో ప్రథమ స్థానంలో మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 9 ద్వారకాతిరుమల.**
ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ పాలనను పరుగులు పెట్టించేందుకు సీఎం చంద్రబాబు నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారు.
ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా లోకసభ నియోజకవర్గాల పనితీరుపై సర్వే నిర్వహించి, వాటికి ర్యాంకులు, కేటాయించారు. ఎమ్మెల్యేల పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంతృప్తి వంటి అంశాల ఆధారంగా చేపట్టారు. తాజాగా విడుదల చేసిన ఎమ్మెల్యే ర్యాంకులు ఈ సర్వేలో గోపాలపురం నియోజకవర్గం ప్రథమ స్థానంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు నిలిచారు. రెండవ స్థానం రాజమండ్రి నగర నియోజకవర్గం ఆదిరెడ్డి వాసు, మూడవ స్థానం రాజమండ్రి గ్రామీణ నియోజకవర్గం జి. బుచ్చయ్య చౌదరి, నాలుగవ స్థానం నిడదవోలు నియోజకవర్గం కందుల దుర్గేష్ , ఐదవ స్థానం అనపర్తి నియోజకవర్గం ఎన్ .రామకృష్ణారెడ్డి, ఆరవ స్థానం రాజానగరం నియోజకవర్గం బి. బలరామకృష్ణ , ఏడవ స్థానంలో కొవ్వూరు నియోజవర్గం ఎం. వెంకటేశ్వరరావు నిలిచారు.
వివిధ అభివృద్ధి సూచికలు ఆధారంగా ఎమ్మెల్యే పనితీరే పరమావధిగా,ప్రభుత్వ పథకాల అమలు, శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండటం, ఫైళ్ల పరిష్కారం వంటి పలు కీలక అంశాలను ప్రాతిపదికగా తీసుకుని ఈ సర్వే నిర్వహించారు.



గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

## కోరం సభ్యులతో మండల సర్వ సభ్య సమావేశం మరియు పలువురికి సన్మానం





**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 9/జనసముద్రం న్యూస్ :**
సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం మండల స్థాయి సర్వసభ్య సమావేశం కోరం సభ్యులతో ఎంపీపీ గుర్రాల జోత్స్న అధ్యక్షతన జరిగింది.
ఈ సమావేశం 10:30 గంటలకు ప్రారంభం కావాల్సిఉండగా,సుమారు 12 గంటల సమయంలో సమావేశం ప్రారంభమైంది. అప్పటికి మండల స్థాయి అధికారులు వస్తూనే ఉండటం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు ప్రస్తుతంజరుగుతున్నపనులుభవిష్యత్‌కార్యాచరణల ను సభలోని సభ్యులకు తెలియజేశారు.
అనంతరం సర్పంచులు పదవీకాలం ఏప్రిల్ 2వ తారీకు ముగియనున్న సందర్భంగా సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన్న పోశయ్య, సీతానగరం గ్రామ సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, బొబ్బిలంక గ్రామ సర్పంచ్ మెల్లి రామచంద్రరావు, కాటవరం గ్రామ సర్పంచ్ గొంతెన సత్యవేణి, పురుషోత్తపట్నం గ్రామ సర్పంచ్ సరిపల్లి అనురాధ, మునికూడలి గ్రామసర్పంచ్ఆరుమిల్లిసత్యవతి లను సత్కరించారు.
అలాగే సుదీర్ఘకాలం సేవలందించిన సీనియర్ అసిస్టెంట్ చింతా శివ గోపాల్ సీనియర్ కొత్తపల్లి, సీతానగరం, రాజానగరం, గోకవరం మండలాల్లో అత్యుత్తమ సేవలు అందించారు.
సోమవారం ఆయన పదవీ విరమణ చేశారు.
ఈ సందర్భంగా ఆయనకు సహోద్యోగులు, అధికారులు ఘనంగా సన్మానించారు.
స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఏ.వీ.కే. చైతన్య ఉన్నత చదువుల నిమిత్తం వెళ్తున్న సందర్భంగా, మండల అధికారులు మరియు ప్రజాప్రతినిధులుఆయనను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గత ఆరు ఏళ్లుగా డాక్టర్ చైతన్య మండల ప్రజలకు అందించిన అంకితభావంతో కూడిన వైద్య సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం జడ్పిటిసి సభ్యురాలు చల్లమళ వెంకటలక్ష్మి, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, ఎంపీడీవో ఎం భారతి లను పంచాయతీ సెక్రటరీలుమరియుసిబ్బందిఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అంకం శ్రీనివాస్, డిప్యూటీ ఎంపీడీవో రెడ్డి, ఈ ఓ పి ఆర్ డి మూర్తి, ఏపిఓ సత్యవతి, ఏవో సుబ్రహ్మణ్యం, పలు పంచాయతీల సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ లో మెనూ అమలు చేయని వార్డెన్ పై చర్యలు తీసుకోండి.

### ఉమ్మడి తూ.గో.జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ చైర్మన్ బత్తిన

**గోకవరం. జనసముద్రం న్యూస్ మార్చి 09.**
గోకవరం లో ఉన్న గిరిజన సంక్షేమబాలికల హాస్టల్ లో మెనూ సక్రమంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న వార్డెన్ పై సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ డిమాండ్ చేస్తున్నారు. దీనికి సంబంధించి గోకవరంలో ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. గోకవరం స్థానిక ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఉన్న అర్షప్రియ జూనియర్ కళాశాలకు సంబంధించి గిరిజన విద్యార్థులకు రంపచోడవరం ఐటీడీఏ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ ఉందని ఆ హాస్టల్లో గత కొంతకాలంగా వార్డెన్ గా పనిచేస్తున్న వ్యక్తి గిరిజన విద్యార్థినులకు పెట్టే భోజనంలో నాణ్యత లేదని నేను అమలు చేయడం లేదని ఇటీవల గోకవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి గోవిందు అకస్మిక తనిఖీలో తేటతెల్లమయ్యిందని ఒక మండల స్థాయి అభివృద్ధి అధికారిమెనూసక్రమంగా అమలు చేయకపోవడంపై హాస్టల్ వార్డెన్ తీరుపై మండిపడ్డారని హాస్టల్ లో విద్యార్థులను నిర్లక్ష్యంగా వార్డెన్ చూస్తున్నారని నాణ్యత లేని సరుకులు పిల్లలకు వడ్డిస్తున్నారని స్టోరేజ్ లో కూడా దుర్వాసన వెదజల్లుతుందని స్వయంగా గోకవరం ఎంపీడీవో గుర్తించడం దీనికి నిదర్శనం అని బతిన రామకృష్ణ అన్నారు. మెనూ అమలు చేయడంలో వార్డెన్ నిర్లక్ష్యం చేస్తున్నారు అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏముందని దీనికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ అధికారి రంపచోడవరం వారు స్పందించి వార్డెన్ పై చర్యలు చేపట్టాలని చర్యలు చేపట్టక పోతే మానవ హక్కుల ఫౌండేషన్ తరపున సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని అంతేకాకుండా చర్యలు తీసుకునే విధంగా గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ అధ్యక్షుడు బత్తిన రామకృష్ణ తెలిపారు.



# ముగిసిన శేషాద్రిరావు ఇంజనీరింగ్ 28వ వార్షికోత్సవ వేడుకలు








**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి.మార్చి.09.**
శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ 28వ వార్షికోత్సవ వేడుకలు నేటి సాయంత్రం జరిగాయి. ఈ కార్యక్రమానికి జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం కాకినాడ(జె ఎన్ టి యూ కె), కాకినాడ ఉపకులపతి డా సి ఎస్ ఆర్ కె ప్రసాద్ ముఖ్య అతిధి గా విచ్చేశారు.
ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ డా నాగేశ్వర రావువల్లూరుపల్లిఅధ్యక్షతవహించిప్రారంభోపన్యాసం చేశారు. ప్రిన్సిపాల్ డా.బుర్రా కరుణ కుమార్ కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. అకడమిక్ టాపర్ గా నిలిచిన సి.ఎస్.ఇ విభాగం విద్యార్థిని గుండిగ లహరి కళాశాలలో తమకు కలిగిన ఆనందానుభూతులను, అనుభవాలను వివరించారు.నాలుగు సంవత్సరాల విద్యార్జన లో తోడ్పాటు అందించిన అధ్యాపకులకు, అందుకు అనుగుణముగా తగిన వసతులు కల్పించిన యాజమాన్యానికి కతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య అతిధి డా సి ఎస్ ఆర్ కె ప్రసాద్ తన ప్రసంగంలో 28 సంవత్సరాలు చరిత్ర కలిగిన శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ లో ఉన్నత విద్యను అభ్యసించడం ఒక అదష్టమని అన్నారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోడి ఆశయాలకు అనుగుణముగా శతవసంతాల భారత పురోగతి నేటి యువత పైన ఉన్నదని, అందుకొరకు వికసిత భారత్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జాతీయ విద్యా విధానం 2020 అమలు చేయడం ద్వారా ఎంతో పురోగతి సాధించవచ్చునని డా సి ఎస్ ఆర్ కె ప్రసాద్ అభిప్రాయపడ్డారు. జాతీయ విద్యా విధానం 2020 లో నేటి తరం విద్యార్థులకు, అధ్యాపకుల విద్యాభివద్ధి కలిగేలా చాలాపథకాలు ఉన్నాయి అని వాటిని అర్థం చేసుకొని ప్రణాళికా బద్ధంగా అనుసరిస్తేప్రతి ఒక్కరు ఆర్థికంగా సామాజికపరంగా అభివద్ధి పథంలో పయనించగలరని తెలిపారు. సాంకేతికంగా పురోగతి చెందుతున్న ప్రపంచంలో విద్యార్థులు సాఫ్ట్ వేర్ మార్గానికి అధిక ప్రాధాన్యతను ఇస్తూ స్వదేశీ కాదని విదేశీ బాట పట్టడం కడు విచారకరమని,విద్యా పరంగా ఉన్నత జ్ఞాన సమపార్జన చేసిన విద్యార్థులు సహితం అధ్యాపక వత్తిలోకి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కత్రిమ మేధస్సు (ఏఐ) చెలామణి లోనికి వచ్చిందని ఇదే కొనసాగితే భవిష్యత్తులో ఫ్యాకల్టీ కొరత ఏర్పడుతుందని జోష్యం చెప్పారు. మన చుట్టూ జరిగే వాస్తవిక సమస్యలను పరిశోధక సమస్యగా తీసుకొని ఉదాహరణకు ప్రతి 100 కిలోమేటర్లకు ఆహార అలవాట్లు, పద్దతులు, సంస్కతి ,భాష,నడవడిక,మానవసంబందాలుమారిపోతున్నాయి అని ఇది భారతీయ సంస్కతి సంప్రదాయాలకు విరుద్ధమని, నవ సమాజ నిర్మానానికి ఇంజనీర్ పునాది వంటి వాడని ఉద్భోధ చేశారు. భారత దేశంలో జన్మించడం మన అదష్టమని అందుకు బిన్నంగా నేటి యువత దానిని కాలరాస్తున్నారని అన్నారు.
విజయం యొక్క నిర్వచనం వ్యక్తి అవసరాలను బట్టి మారవచ్చుననీ తదనుగుణముగా ప్రణాళికలను సిద్ధం చేసుకుని క్రమశిక్షణాయుత విద్యా విధానాన్ని అవలంబించాలని కోరారు. సాంకేతిక విద్య తో పాటు విద్యార్థి సరియైన నిర్ణయాలు తీసుకొనుటకు ప్రాథమిక నైపుణ్యాలను, తార్కిక నైపుణ్యాలను కలిగి ఉండటంతో పాటు ఆంగ్ల బాష నైపుణ్యం పై పట్టు సాధించాలని తద్వారా సాంకేతిక విద్య ను అభ్యసించిన ఫలితం త్వరిత గతిన పొందవచ్చునని అన్నారు. విద్యార్థులు సమాజంలో ఉత్తమ పౌరులుగా మనగలగాలంటే త్యాగనిరతిని కలిగి , సద్భావనతో, విధేయతలతో విద్యనభ్యసించి గురువుల పట్ల, కళాశాల యందు, తల్లిదండ్రుల యెడల కతజ్ఞత కలిగి ఉండాలని హితవు పలికారు. సి ఎస్ ఈ విభాగానికి చెందిన కొల్లి నయనిక కి బెస్ట్ ఔట్ గోయింగ్ స్టూడెంట్ గా వల్లభనేని కష్ణ కుటుంబ రావు స్మారక బంగారు పతక పురస్కారాన్ని, నగదు బహుమతి మరియు సర్టిఫికెట్ లను ముఖ్య అతిధి చేతులమీదుగా అందజేసారు. సి ఎస్ ఈ విభాగానికి చెందిన కొల్లి నయనిక కి బెస్ట్ ఔట్ గోయింగ్ లేడి స్టూడెంట్ గా ప్రొఫెసర్ కోనేరు వెంకట రాజేశ్వర రావు ఎం.ఎల్.ప్రసూనాంబ బంగారు పతక పురస్కారాన్ని, నగదు బహుమతి మరియు సర్టిఫికెట్ లను ముఖ్య అతిధి చేతులమీదుగా అందజేసారు.
తదుపరి ముఖ్య అతిధి చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు విభాగాల వారీగా సూరపనేని పరంధామయ్య మరియు సూరపనేని అంజమ్మ బంగారు పతకాన్ని సివిల్ విభాగంలో కోర్సు టాపర్ గా నిలిచిన చిల్లా హాసిత్ కి, వల్లభనేని సౌభాగ్యమ్మ స్మారక బంగారు పతక పురస్కారాన్ని ఇ.ఇ.ఇ. విభాగంలో కోర్సు టాపర్ గా నిలిచిన సిద్దినేని అమరేంద్ర సాయి కష్ణ కి, కాజ శ్రీనివాస రావు స్మారక బంగారు పతక పురస్కారాన్ని మెకానికల్ విభాగంలో కోర్సు టాపర్ గా నిలిచిన మెదక భరత్ కిషోర్ కి, ముసునూరి వెంకట రామారావు స్మారక బంగారు పతకాన్ని ఈ.సి.ఇ కోర్సు టాపర్ గా నిలిచిన జన్ను మనో శ్రీ లక్ష్మి దుర్గా కి , అడుసుమిల్లి అన్నపూర్ణమ్మ స్మారక బంగారు పతకాన్ని సి.ఎస్.సి. విభాగంలో కోర్సు టాపర్ గా నిలిచిన కొమ్ము సుప్రియా కు, శ్రీ ఉప్పలపాటి శ్రీరాములు స్మారక బంగారు పతకాన్ని ఐ.టి. విభాగంలో కోర్సు టాపర్ గా నిలిచిన తుపాకుల యోచన కి, ఈడే కుటుంబ రావు ఈడే రాజ రత్నమ్మ స్మారక బంగారు పతకాన్ని ఏ.ఐ. డి.ఎస్. విభాగంలో వెలవెల వేద సంహిత కు, శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ బంగారు పతకాన్ని ఏ.ఐ. ఎం ఎల్ విభాగంలో కోర్సు టాపర్ గా నిలిచిన బండారుపల్లి వెంకట నాగ శ్రీ వైష్ణవి కు ,శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ బంగారు పతకాన్ని ఐ.ఓ.టి. విభాగంలో కోర్సు టాపర్ గా నిలిచిన నల్లూరు నిహారిక కు, శ్రీమతి చుండ్రు అన్నపూర్ణమ్మ అండ్ శ్రీ సత్తిరాజు స్మారక బంగారు పతకాన్ని ఏం.బి.ఏ. కోర్సు టాపర్ గా నిలిచిన తుమ్మలపల్లి యశశ్రి కు, డా. ఉప్పలపాటి వేణుగోపాల రావు బంగారు పతకం ఎం.టెక్ కోర్సు టాపర్ గా నిలిచిన నడకుదిటి ఇందు కు, అలాగే గేట్ టాపర్ గా నిలిచిన గొర్రెల సుభాష్ కు వాసిరెడ్డి రంజిత్ స్మారక పురస్కారాన్ని, బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ మాన్ గా కొల్లాటి విజయ వర్మ కు శ్రీ వల్లూరుపల్లి సీతాపతి స్మారక బంగారు పతకాన్ని, బెస్ట్ ఔట్ గోయింగ్ స్పోర్ట్స్ ఉమన్ గా షేక్ నస్రీన్ చాందిని కు శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజ్ బంగారు పతకాన్ని అందజేశారు. శ్రీ జొన్నాదుల రామకష్ణ స్మారక బంగారు పతకాన్ని రెండవ సంవత్సర విద్యార్థిని వేముల గురు ప్రసాద్, శ్రీ కన్నెగంటి వేంకటేశ్వర రావు అండ్ శ్రీమతి పుష్పవతి స్మారక మెరిట్ కం మీన్స్ పురస్కారాన్ని కలవ వైష్ణవి అందుకున్నారు. శ్రీ వల్లూరుపల్లి వెంకట రామ శేషాద్రి రావు అండ్ శ్రీమతి వల్లూరుపల్లి వెంకట వజ్రమ్మ స్మారక మెరిట్ కం మీన్స్ పురస్కారాన్ని బండారు వినోదిని , పఠాన్ ఆసిఫ్ ఖాన్ , కొసనం నేహా అందుకున్నారు. 9 విభాగాలకు బెస్ట్ ప్రాజెక్ట్-స్ కి ఒక్కొక్కరికి నగదు బహుమతులు విద్యార్థులు అందుకున్నారు. అదే విధంగా పి.హెచ్.డి. పట్టా పొందిన 11 మంది కళాశాల అధ్యాపకులను యాజమాన్యం నగదు బహుమతులతో ప్రోత్సహించింది. అనంతరం ముఖ్య అతిధి డా సి ఎస్ ఆర్ కె ప్రసాద్ ను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ (ఇం.) సత్యనారాయణ రావు వల్లూరుపల్లి ,కో సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రామకష్ణ వల్లూరుపల్లి, ప్రమోటర్ సొసైటీ అధ్యక్షులు వల్లభనేని సుబ్బారావు, తదితరులు పాల్గొని దుశ్శాలువ, పుష్ప గుచ్ఛం మరియు జ్ఞాపికతో సత్కరించారు. కన్వీనర్ డా. ఎ. శ్రీనివాసులు, ప్రొఫెసర్ ఆఫ్ సివిల్ వందన సమర్పణ చేశారు. అనంతరం సాంస్కతిక విభాగం కోఆర్డినేటర్ డా.రంగ బాబు ఆధ్వర్యంలో మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి విద్యార్థులు మరియు అధ్యాపకులచే పలు సంగీత, నత్య, సాంస్కతిక మరియు సందేశాత్మక కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు ఆలపించిన పాటలు, నత్యాలు ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థులు చేసిన నత్యాలు, గీతాలాపన అబ్బుర పరిచాయి. కళాశాల ప్రాంగణం విద్యార్థుల కేరింతలతో, కోలాహలంగా మారింది.
ఈ కార్యక్రమములో కళాశాల చైర్మన్ , సెక్రెటరీ కరస్పాండెంట్ ,కో సెక్రెటరీ కరస్పాండెంట్, ప్రమోటర్ సొసైటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్స్ , యాజమాన్య సలహాదారులు, డైరెక్టర్స్ , వివిధ విభాగాధిపతులు , అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి పొలాలపై అడవి పందుల దాడి

**- అడవి పందుల దాడుల నుంచి వరి పంటలను కాపాడాలని అటవీ శాఖ అధికారులను ప్రత్యేకంగా కోరుతున్న ప్రజలు**
**- పట్టించుకోని అటవీ శాఖ అధికారులు**


**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చ్ 09**
తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం వై కోట గ్రామ పరిసర ప్రాంతాలలో వరిపంట పై అడవి పందులు దాడులు అధికమయ్యాయి పంట చేతికి వచ్చే సమయానికి వరి పంటలు పైన అరటి తోటల పైన అడవి పందులు దాడులు చేసి రైతులను నిండా ముంచు తున్నాయని వారు తెలియజేశారు ఫారెస్ట్ అధికారులకు తెలియపరిచిన రైతులను ఆదుకునే ప్రయత్నం గానీ పంట పొలాలను కాపాడే సలహా సూచనలు గాని స్పందన కరువు అవుతున్నది అడవి పందులనుంచిరైతులనుకాపాడాలనికోరుకుంటున్నాము ఎం. జయరామయ్య వ్యవసాయ కార్మిక సంఘం రైల్వేకోడూరు ఏరియా కార్యదర్శి పత్రికారంగానికి ఒక ప్రత్యేక ప్రకటన ద్వారా



తెలిపారు.

# పందలపాక సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:09**
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం పందలపాక సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ ముఖ్యమైన విజ్ఞప్తి చేసింది. ఈ నెల 11-03-2026 బుధవారం ఉదయం 08:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు 33/11 కిలోవోల్ట్ పందలపాక సబ్ స్టేషన్ నుండి సరఫరా అయ్యే అన్ని 11 కిలోవోల్ట్ ఫీడర్లకు వార్షిక మరమ్మత్తుల పనులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.
ఈ నేపథ్యంలో ఆ సమయంలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు.



దీనివల్ల పందలపాక, కొంకుదురు, మెల్లూరు గ్రామాలతో పాటు పందలపాక సబ్ స్టేషన్ పరిధిలోని పరిశ్రమలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.
కావున ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈవిషయాన్నిగమనించి అసౌకర్యాన్ని సహించడంతో పాటు విద్యుత్ శాఖకు సహకరించాలని రాజమహేంద్రవరం రూరల్ ఆంధ్రప్రదేశ్ తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ విభాగం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.పీ.బి. నటరాజన్ తెలిపారు.

# బిసి బాలుల వసతి గృహాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారి





**అర్ధవీడు, మార్చి 9 (జనసముద్రం న్యూస్)**
అర్ధవీడు మండలంలోని బిసి బాలుల వసతి గృహాన్ని మండల వ్యవసాయ అధికారి జి.శివగంగ ప్రసాద్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వన్ ఆఫీసర్ వన్ ఇన్స్టిట్యూట్ కార్యక్రమంలో భాగంగా సోమవారంసాయంత్రంఆయనహాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థుల హాజరు పట్టికలు, భోజనశాల నిర్వహణ, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ పుస్తకాలను పరిశీలించారు. అనంతరం హాస్టల్‌లోని విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.
విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తూ, పోషకాహారం అందేలాచూసుకోవాలని హాస్టల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# షాదిఖానా/ఉర్దూ ఘర్ నిర్మాణం ఎప్పుడు పూర్తి?

## జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన డా. షేక్ మహబూబ్ వలి





**మార్కాపురం మార్చి 9 (జనసముద్రం న్యూస్)**
మార్కాపురంపట్టణంలోనిర్మాణంలోఉన్న షాదిఖానా/ఉర్దూ ఘర్ పనులను తక్షణమే పూర్తి చేయాలని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి జిల్లా ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. రెండు దశాబ్దాలు గడిచినా పనులు పూర్తికాకపోవడం బాధాకరమన్నారు. పట్టణంలో సుమారు 30 వేల మంది ముస్లిం మైనార్టీలు నివసిస్తున్నారని, ఆర్థికంగా బలహీనంగా ఉన్న వారికి వివాహాలు నిర్వహించుకునేందుకు షాదిఖానా ఎంతో అవసరమని తెలిపారు.
అదేవిధంగా తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామంలో కూడా దాదాపు పదేళ్లుగా షాదిఖానా నిర్మాణం పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాంతియుత నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ ఖాసిం, షేక్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలం అక్రమిస్తే కఠినమైన చర్యలు తప్పవు

**రాయచోటి జనసముద్రం న్యూస్ మార్చ్ 10**
జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 9821 సూచిక బోర్డు ఏర్పాటు.. చేశామని డిప్యూటీ తహశీల్దార్ వంశీ రెడ్డి.. పేర్కొన్నారు
రెవెన్యూ స్థలాలు అక్రమిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారుడిప్యూటీతహశీల్దార్ వంశీ రెడ్డి.రాయచోటి మండలం మాసాపేట గ్రామంలో సర్వే నెంబర్ 9821




నందు 5.83 విస్తీర్ణంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు తహశీల్దార్ నరసింహ కుమార్ ఆధ్వర్యంలో ఆర్ ఐ,వీఆర్వో సిబ్బందితో కలిసి ఇది ప్రభుత్వ స్థలం అంటూ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు డిటి వంశీ రెడ్డి పేర్కొన్నారు. గతంలో కూడా ఇక్కడ ప్రభుత్వ స్థలమంటూ రెవిన్యూ అధికారులు బోర్డు ఏర్పాటు చేసినప్పటికీ కొంతమంది కబ్జాదారులు గుర్తుతెలియని వ్యక్తులు బోర్డు తొలగించినారని ఇకపై అలా చేస్తే రెవిన్యూ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తుమ్మల చెరువు జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులపై ఫిర్యాదు



**మార్కాపురం మార్చి 9 (జనసముద్రం న్యూస్)**
మార్కాపురం జిల్లా తర్లపాడు మండలం తుమ్మల చెరువు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బాధ్యత రహితంగా ప్రవర్తిస్తున్నారని ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆరోపించారు.
పాఠశాలకు నియమించిన నైట్ వాచ్మెన్ గత 18 రోజులుగా విధులకు హాజరు కావడం లేదని గ్రామ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు.
ఈ విషయంపై ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకుండా పనులు సక్రమంగా జరుగుతున్నాయని చెప్పారని పేర్కొన్నారు.
ప్రభుత్వం పాఠశాలలో ఉన్న దాదాపు 20 నుంచి 30 లక్షల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను రక్షించేందుకు నైట్ వాచ్మెన్‌ను నియమించినప్పటికీ, అతను విధులకు రాకపోవడం పట్ల చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడంతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు మార్కాపురం ఇన్‌చార్జ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసి తగిన చర్యలు తీసుకోవాలని డాక్టర్ షేక్ మహబూబ్ వలి కోరారు.

# న్యూటన్స్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 09**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సాంకేతిక విప్లవాన్ని తీసుకురావడంలో చంద్రబాబుది చెరగని ముద్ర అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కొనియాడారు. ఆదివారం మండల పరిధిలోని అలుగురాజుపల్లి న్యూటన్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఆనాడు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క సంతకంతో ఉమ్మడి ఏపీలో 250 ఇంజనీరింగ్ కళాశాలు




నెలకొల్పపడ్డాయని, తద్వారా తెలుగురాష్ట్రాల యువత టెక్నికల్ ఎడ్యూకేషన్ ను అందిపుచ్చుకున్నారని వివరించారు. ఆ ఘనత దార్శనికులు ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతోందన్నారు. అలానే యువత పట్టుదలతో చదివితే విజయాలు తమ సొంతమవుతాయని చెప్పారు. యువత ఉపాధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సాఫ్ట్వేర్ దిగ్గజ సంస్థలను పెట్టుబడులకు ఆహ్వానిస్తుందన్నారు. గ్లోబల్ అవకాశాలను ఇంజనీరింగ్ యువత అందిపుచ్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ లు నిరంతరం శ్రమిస్తూ.., ఎక్కడ రాజీపడటం లేదని వివరించారు. కృషి, సమయ పాలన, పట్టుదలతో చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపల్ నరసింహారావు, ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీల వ్యవస్థాపకులు రాజ్ శామల, సుబ్బరాజు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బూత్ కమిటీ విభాగం రాష్ట్రస్థాయి సమావేశం

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, మార్చి:09**

అమరావతి సమీపంలోని తాడేపల్లిలో ఉన్న వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం బూత్ కమిటీ విభాగం రాష్ట్రస్థాయి సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ‘స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)’పై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ ప్రక్రియలో అధికార పక్షం చేసే అక్రమాలు, అవకతవకలను అడ్డుకోవడం, ఎక్కడా పార్టీఓట్లుతొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని నాయకులు ప్రస్తావించారు.
అలాగే ఓటర్ల జాబితా సవరణలో పార్టీ శ్రేణులు చురుకుగా పనిచేయాలని సూచించారు.
ఈ సమావేశానికి జోనల్ అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా విభాగ అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు హాజరయ్యారు.
సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి, అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర బూత్ విభాగం కార్యదర్శి బొడ్డు ముత్యాలరావు పాల్గొన్నారు.





## ఇంటి పన్ను రాబడి పై రివ్యూ మీటింగ్

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 09**

మాచర్ల మండలంలోని పంచాయతీ కార్యదర్శులు , డిజిటల్ అసిస్టెంట్స్ , మరియు మహిళా పోలీసు సిబ్బందితో స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారి ఇంటి పనులకు సంబంధించి రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో ఇతర సిబ్బంది పాల్గొన్నారు.
స్థానిక రాయవరం గ్రామంలో ఇంటి పన్ను కలెక్షన్ గురించి పరిశీలిస్తున్న మాచర్ల ఎంపీడీవో మరియు డిప్యూటీ ఎంపీడీవో .






## చెన్నం శెట్టి. లక్ష్మీ నరసమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా ప్రత్యేక అద్భుత అన్నదానం

### కుమారుడు వెంకటరమణ ,కోడలు లక్ష్మీకాంతమ్మ , మనవడు చరణ్ ,మనవరాలు జయలక్ష్మి

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చి 09**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు పట్టణం నడిబొడ్డున శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్ హార్డ్వేర్ షాప్ అధినేత చెన్నంశెట్టి వెంకటరమణ, లక్ష్మీకాంతమ్మ దంపతులు మరియు వీరి కుమారుడు చరణ్, కుమార్తె జయలక్ష్మి మరియు కుటుంబ సమేతంగా ఓబులవారిపల్లి మండలంలోని పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు నేడు10/03/2026న కీర్తిశేషులు చెన్నంశెట్టి లక్ష్మీనరసమ్మ మూడవ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషముల నుండి 12:30 నుండి ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమం అన్న సంతర్పణం చెన్నం శెట్టి వారి కుటుంబ సభ్యులు వారి చేతుల మీదుగా ఆశ్రమంలో అందరికీ వడ్డించి అందరి ఆకలి తీర్చనున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ మరియు వర్కింగ్ మేనేజర్ మరియు వంట ఏజెన్సీ ఆర్గనైజర్ ఒక ప్రత్యేక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు

## రైతులకు పట్టాదారు పాస్‌బుక్స్, మహిళా సంఘాలకు రూ.56 లక్షల చెక్కులు అందించిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

**గూడూరు, (నెల్లూరు జిల్లా):**
**జన సముద్రం న్యూస్,మార్చి,09:**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల భాగంగా రైతులు,మహిళా సంఘాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ తెలిపారు.
కోట మండలంలోని తిన్నెలపూడి గ్రామంలో రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌బుక్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈసందర్భంగా రెండవ విడతలో మంజూరు అయిన పట్టాదారు పాస్‌బుక్‌లను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ రైతులకు అందజేశారు. రైతులు తమ భూములపై పూర్తి హక్కులు పొందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.
అలాగే అదే గ్రామంలో మూడు స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా మంజూరు అయిన రూ.56 లక్షల రూపాయల చెక్కులను మహిళా పొదుపు సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ అందజేశారు.
మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడటం ద్వారా కుటుంబాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.





## సి.సి డ్రైన్‌పనులను పరిశీలించిన కోటంరెడ్డి

**నెల్లూరు (నెల్లూరు జిల్లా):**
**జన సముద్రం న్యూస్,మార్చి,09:**

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21వ డివిజన్, మాగుంట లేఔట్ నందు 15.50 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సీ.సీ. డ్రైన్ పనులను కార్పొరేషన్ అధికారులు మరియు కూటమి నాయకులతో కలసి పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.
కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి 21వ డివిజన్ అభివృద్ధికి 3 కోట్ల 26 లక్షల రూపాయల నిధులు కేటాయించాము. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.
స్థానిక ప్రజల సూచనలు, అభ్యర్థన మేరకే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.
చెప్పిన మాట ప్రకారం 60 రోజుల్లో 240 పనులు పూర్తి చేసి, మార్చి 3వ వారంలో కూటమి నాయకుల సమక్షంలో ప్రజలచేతే ప్రారంభోత్సవాలు చేయిస్తాం. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సారథ్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.
నెల్లూరు రూరల్ అభివృద్ధికి తోడ్పాటునిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ మరియు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు కూటమి ప్రభుత్వనికి ఎల్లవేళలా మీ ఆశీస్సులు ఉండాలి. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి.
పై కార్యక్రమంలో కో క్లస్టర్ ఇంచార్జ్ లు కంటే సాయిబాబా, ఖాదర్ బాషా , 21వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు చాన్ భాష, టిడిపి నాయకులు దిలీప్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, చంద్రయ్య చౌదరి, హేమంత్ చౌదరి, కృష్ణారెడ్డి, సురేష్ నాయుడు, ప్రకాష్, వెంకటేశ్వర్లు, నిఖిల్, నవీన్, బాలకృష్ణ, అనిల్, ప్రసాద్, రహీం, మురళి, రాజేష్, సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## అనంతపురం జిల్లా డాగురే ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ అమర్నాథ్ రెడ్డి మానవత్వం ప్రమాదంలో గాయపడిన ఫోటోగ్రాఫర్‌కు అండ



**అనంతపురం, మార్చి 9 (జనసముద్రం న్యూస్ ):**

తాడిపత్రి నుండి అనంతపురం వైపు వస్తున్న సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఫోటోగ్రాఫర్‌కు అనంతపురం జిల్లా డాగురే ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ అమర్నాథ్ రెడ్డి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు.
వివరాల్లోకి వెళితేఢ ఫోటోగ్రాఫర్ సాయి కుమార్ 05-03-2026న తాడిపత్రి నుండి అనంతపురం వైపు ప్రయాణిస్తున్న సమయంలో కోరపాడు సమీపంలో తీవ్ర రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే అమర్నాథ్ రెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్‌కుచేరుకునిబాధితుడిపరిస్థితిని తెలుసుకున్నారు.
అనంతరం వెంటనే సాయి కుమార్‌ను ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి మెరుగైన చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. చికిత్స కోసం వచ్చిన మొత్తం రూ. 1,30,000 ఖర్చును స్వయంగా భరించి అతని ప్రాణాలను కాపాడారు.
ఈ సందర్భంగా సాయి కుమార్ మాట్లాడుతూ, ప్రమాద సమయంలో వెంటనే స్పందించి తనకు సహాయం చేసి ప్రాణాలుకాపాడినఅమర్నాథ్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## బొడ్మట్ పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




**(జనసముద్రం న్యూస్) మార్చి 9 టెక్మాల్**

మెదక్ జిల్లా టెక్మాల్ మండలం బోడ్మట్‌పల్లి గ్రామంలో మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ ఏర్పాటు చేయించారు గ్రామ ప్రజలకు 102 మందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది జనరల్ మెడిసిన్ దగ్గు జ్వరాలు సంబంధించి 20 మంది
ఆపరేషన్ అవసరం ఉన్న వాళ్ళు 11మంది ,ఆర్థపెడికి ప్రాబ్లెమ్ ఉన్న వాళ్ళు 19 మంది ,కళ్ళ సమస్య ఉన్న వాళ్ళు 22 మంది ,చెవి గొంతు సమస్య ఉన్న వాళ్ళు 9 మంది ,చర్మ సమస్య ఉన్న వాళ్ళు 13 మంది
చిన్న పిల్లలు పిడ్యట్రిక్ 8 మంది ,టోటల్ 102
31 మంది హాస్పిటల్ కు వెళ్లి చికిత్స చేసుకోవడానికి ఆపరేషన్ చేయించుకోవడానికి ఇంట్రెస్టేడ్ ఉన్నవారు వీరికి బస్సు ఏర్పాటు చేసి హాస్పిటల్ కు తీసుకువెళ్లడం జరుగుతుంది
వైద్య పరీక్షలు నిర్వహించడానికి మన గ్రామానికి విచ్చేసిన మల్లారెడ్డి హాస్పిటల్ వారికి పాలక వర్గం శాలువా తో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు

## పాలిటెక్నిక్ కాలేజీలో మెరిసిన కుసుమం,

- లెక్చర్ హారికా కె కు డాక్టర్ రేట్ ప్రధానం,,
- లెక్చర్లు అభినందనం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ మార్చి09:**

ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం,ఓబులవారిపల్లి ప్రభుత్వపాలిటెక్నిక్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ విభాగములో అనాలసిస్ వెబ్ యూసెజ్ మైనింగ్ జేసెస్ ఆన్ వెబ్ లాక్ డేటా అనే అంశం కు ప్రోప్రైటర్ సుధా పర్యవేక్షణలో జాతీయ, అంతర్జాతీయ, పత్రాలు సమర్పించినందుకుగాను మహిళా దినోత్సవం సందర్భంగా పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్నాత కోత్సవంలో అతిధి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా హారిక డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. లెక్చరర్స్ మాట్లాడుతూఆమె పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ ఒక దృఢ సంకల్పంతో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఆమె శ్రమించారని ఆమె పట్టుదలకు మంచి గౌరవం దక్కిందని గౌవప్రదంగా పాలిటెక్నిక్ కళాశాల తరపున డాక్టరేట్ పురస్కారం అందుకోవడం మాకెంతో గౌరవాన్ని తెచ్చిందని లెక్చరర్లు ఆమెను కొనియాడారు. విద్యార్థులు ఆమెకి అభినందన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సైంటిస్ట్ శశికళ సింహ వైఫ్ ఛానలల్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, హారిక కుటుంబ సభ్యులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## మాట నిలబెట్టుకున్న మంత్రి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మార్చి 10**

లక్కిరెడ్డిపల్లి నుండి నంది వాండ్ల పల్లి ప్రజలు సరైన రహదారి లేక ఇబ్బంది పడుతుంటే 2024 ఎలక్షన్ సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు నిర్మాణం పూర్తి చేపించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రోడ్డు వేసినందుకుగాను నందివాండ్లపల్లి ప్రజలు మరియు కార్యకర్తలు మేము ఎన్ని రోజులు రోడ్డు లేక చాలా ఇబ్బందులకు ఎదుర్కొన్నామని ఇప్పుడు వేసిన రోడ్డు వలన రాకపోకలు సులభతరంగా ఉన్నాయని కూటమి ప్రభుత్వానికి, మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి,మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి, లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కి ధన్యవాదాలు తెలియజేశారు


## గీతం యూనివర్సిటీ భూములను వెనక్కి తీసుకోవాలని

**జనసముద్రం న్యూస్, మహారానీ పేట,విశాఖపట్నం,10, మార్చి,**

5వేల కోట్ల విలువైన భూములను కబ్జా చేసిన గీతం యూనివర్సిటీ, ఇటీవల దొడ్డి దారిన జీవీఎంసీలో గీతం యూనివర్సిటీకి భూములు క్రమబద్ధీకరణకు అంగీకారం జరిగింది. గీతం యూనివర్సిటీ భూములపై కోర్టులో కేసు ఉండగానే అక్రమ నిర్మాణాల పనులు చేపట్టడంతో ప్రజలు ఆగ్రహంచెంది గీతం యూనివర్సిటీ భూములను వెనక్కి తీసుకోవాలని ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించిన విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శ్రీ కె.కె రాజు గారు..
ఈకార్యక్రమంలో సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్ కుమార్ గారు,తిప్పల దేవన్ రెడ్డి గారు,మొల్లి అప్పారావు గారు,రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు




## నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ ఆదాయం 28,36,864 రూ.లు



**జనసముద్రం న్యూస్, దుర్గి మండలం, మార్చి 9:**

ది.09.03.2026 న శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి తిరునాళ్ల (జాతర ) మహోత్సవము సందర్భముగా దేవస్థానం నందు అమ్మవారికి భక్తులు కానుకలు మరియు ముడుపులు హుండీ నందు సమర్పించిన వాటిని దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు మరియు పర్యవేక్షణ అధికారిగా జిల్లా దేవదాయ శాఖ అధికారి శ్రీయుత గుజ్జుల అచ్యుత వెంకట శ్రీనివాస్ పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది మరియు భక్తులు లెక్కించగా అమ్మవారి హుండీ ఆదాయం రూ 17,63,463/-, దర్శనం టికెట్స్ ద్వారా రూ. 5,07,480/-, విరాళాల ద్వారా రూ. 1,78,921/-, లడ్డు ప్రసాదం ద్వారా రూ. 3,87,000/-, వెరసి శ్రీలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవమునకు మొత్తం రూ. 28,36,864/-ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ కె.ఆదిశేష నాయుడు తెలిపారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram